# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

శనివారం - 23 - నవంబర్ - 2024 : పేజీలు 12


## హస్తకళలు, చేనేతకు పూర్వ వైభవం తెస్తున్నాం



- త్వరలో విదేశాల్లోనూ ఎగ్జిబిషన్ల ఏర్పాటుకు చర్యలు
- మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ఎన్‌డీఏప్రభుత్వం కృషి
- మరుగున పడిన కళలకు జీవం పోస్తున్నాం
- రాష్ట్ర చేనేత, బీసీ సంక్షేమ శాఖా మంత్రి ఎస్.సవిత

మిగతా 2లో

# అంతర్జాతీయ స్థాయికి అనంత అరటి

- ✦ తాడిపత్రి నుంచి ముంబైకి అరటి ఉత్పత్తులతో వెళ్లే బనానా రైల్ ప్రారంభం
- ✦ ముంబై నుంచి ఇరాక్ దేశానికి షిప్ ద్వారా ఉత్పత్తుల తరలింపు
- ✦ విజయవాడ నుంచి వర్చువల్‌గా పాల్గొని బనానా రైల్‌ను ప్రారంభించిన వ్యవసాయ, మార్కెటింగ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బి.రాజశేఖర్, హార్టికల్చర్, సిరికల్చర్ డైరెక్టర్ కె.శ్రీనివాసులు
- ✦ తాడిపత్రి రైల్వే స్టేషన్ నుంచి బనానా రైల్‌ను పచ్చ జెండా ఊపి ప్రారంభించిన ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ జెసి.ప్రభాకర్ రెడ్డి, న్యూఢిల్లీ ఏపీఈడీప జనరల్ మేనేజర్ వినీత సుధన్ను

**అనంతపురం, నవంబర్ 22 మనం బ్యూరో :** అంతర్జాతీయ స్థాయికి అనంతపురం జిల్లా అరటి ఉత్పత్తులు చేరుతున్నాయి. శుక్రవారం తాడిపత్రి రైల్వే స్టేషన్ నుంచి ముంబైకి అరటి ఉత్పత్తులతో వెళ్లే బనానా రైల్ ను ప్రారంభించడం జరిగింది. ముంబై నుంచి షిప్ ద్వారా ఇరాక్ దేశానికి అరటి ఉత్పత్తులు వెళ్లనున్నాయి. విజయవాడ నుంచి వర్చువల్‌గా పాల్గొని బనానా రైలును రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బి.రాజశేఖర్, గుంటూరు హార్టికల్చర్ అండ్ సిరికల్చర్ డైరెక్టర్ కె.శ్రీనివాసులు, ప్రారంభించారు. అనంతరం తాడిపత్రి రైల్వే స్టేషన్ నుంచి బనానా రైల్ ను పచ్చ జెండా ఊపి ప్రారంభించే కార్యక్రమంలో అనంత పురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, తాడిపత్రి మున్సిపల్ చైర్ పర్సన్ జెసి.ప్రభాకర్ రెడ్డి, న్యూఢిల్లీ ఏపీఈడీఏ జనరల్ మేనేజర్ వినీత సుధన్ను, హైదరాబాద్ కంటైనర్ కార్పొరేషన్, సీనియర్ జనరల్ మేనేజర్ అనిత బారిక్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్చువల్ గా






పాల్గొన్న వ్యవసాయ, మార్కెటింగ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బి.రాజశేఖర్ మాట్లాడుతూ 2003లో తాను అనంతపురం జిల్లా కలెక్టర్ గా పని చేసినసమయంలోఎడారి అభివృద్ధికి ప్రణాళిక అమలు చేసామన్నారు. గత 23 సంవత్సరాల కాలంలో జిల్లాను ఫ్రూట్ హబ్ గా మార్చిన అధికారులు, ప్రజా ప్రతినిధులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంత జిల్లా నుంచి బనానా రైలు ప్రారంభించడం ఒక మైలు రాయి వంటిదని, ఇది చాలా శుభ సంద ర్భం అన్నారు. జిల్లాలో తొమ్మిది రకాల పండ్లు పండించడం జరుగు తోందన్నారు. జిల్లాలో పం డించే మస్క్ మిలన్ ఎంతో రుచి కరంగా ఉంటుందన్నారు. జిల్లా నుంచి పండించే ఉత్పత్తులు అంతర్జాతీయ స్థాయికి చేరుకో వాలని, ఇందుకు తమ వంతు సహకారం అంది స్తామన్నారు. అనంత పురంఎంపీ అంబిక లక్ష్మీనారాయణ మాట్లా డుతూ అనంత జిల్లా అరటిని దేశంలోనే కాదు ప్రపంచంలోనే అగ్రగామిగాతీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారన్నారు. అరటి ఉత్పత్తులకు మంచి లాభాలు

మిగతా 2లో

# వైయస్ జగన్‌పై అసభ్యకర పోస్టులు చర్యలు తీసుకోండి



**అనంతపురం, కలెక్టరేట్ నవంబర్ 22 మనంన్యూస్ :**
వైఎస్ జగన్, ఆయన కుటుంబ సభ్యులపై అసభ్యకరమైన పోస్టింగ్స్ చేసిన వారిపై చర్యలు తీసు కోవాలి. లేదంటే ప్రైవేట్ కేసులు వేయడానికి వెనుకాడము" అని అనం తపురం జిల్లా వైసీపీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, ఆయనకుటుంబసభ్యులపైఅసభ్యకరంగా సోషల్ మీడియా లోచేసినపోస్టులపై అనంతపురం టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వైసీపీ లీగల్ సెల్ సభ్యులతో కలిసి ఫిర్యాదు చేశారు. నారాలోకేష్,వంగలపూడి అనిత, అచ్చెన్నాయుడు, అయ్యన్న పాత్రుడుకు చెందిన 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతాల నుంచి చేసిన పోస్టులను సీఐ శ్రీకాంత్ యాదవ్‌కు

- ప్రైవేట్ కేసులు పెట్టడానికి వెనకడం
- చట్టాన్ని కొందరికి చుట్టంగా మారుస్తామంటే ఉపేక్షించం
- అసభ్యకర పోస్టింగ్స్‌పై టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు
- లోకేష్, అనిత, అయ్యన్నపాత్రుడు, అచ్చెన్నాయుడుపై కేసు రిజిస్టర్ చేయాలి
- వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి



మిగతా 2లో

# గుట్టు...రట్టు...!



భూ కబ్జాదారుల చేతుల్లో చిక్కిన స్టేడియం కోసం కేటాయించిన స్థలం

- ✦ పేదల మాటున పెద్దల పాగా
- ✦ కస్తూర్బా కాలనీలో అవినీతి అక్రమాలు
- ✦ అధికారుల అండతో విలువైన స్థలాలు కబ్జా
- ✦ అక్రమాల చిట్టా విప్పుతామన్న మంత్రి సత్యకుమార్, పరిటాల శ్రీరామ్
- ✦ సమాచార హక్కు చట్టంతో వెలుగులోకి

**ముదిగుబ్బ నవంబర్ 21, మనం న్యూస్ :**
పేదల మాటున పెద్దలు పాగా వేశారు. కోట్లాది రూపాయల విలువైన సర్కార్ భూమిని అప్ప నంగాకాజేశారు. అప్పటి రెవెన్యూ అధికారుల అండ దండలే వారి ధనార్జనకు రహదారులయ్యాయి. కడుపు మండిన అసలైన లబ్ధిదా రులు సమాచార హక్కు చట్టం కోరడంతో డొంక కదిలింది. వాస్తవాలు వెలిగుజూశాయి. గడ చిన సాధారణ ఎన్నికల పర్వంలో కూటమి తరపున ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్ యాదవ్, ధర్మవరం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ లు తాము అధికారం లోకి రాగానే బొక్కిన సొమ్మును కక్కిస్తాం.. వారి భరతం పడతా మని నిండు బహిరంగ సభలో హామీలివ్వడం జరిగింది. అయితే చంద్రబాబు నాయుడు కేబినెట్ లో రాష్ట్ర వైద్యశాఖమంత్రిగా సత్య కుమార్ బాధ్యతలు చేపట్టారు. అక్రమార్కుల భరతం పడతారని మండల వాసులు ఆశభావం వ్యక్తం చేస్తున్నారు. ఇళ్ళు లేని నిరుపేదల కోసం అప్పటి ప్రభుత్వం 2010లో 22ఎకరాలు భూ సేకరణ జరి గింది. ఇందు కోసం 2012లో వెంచర్ వేసి అప్పటి నుండి 2019 వరకు

మిగతా 2లో



గోనుగుంట్ల సూర్యనారాయణ ఆవిష్కరణ చేసిన శిలాఫలకాలు

# గుట్టు...రట్టు...!

పేదలకు పట్టాలు పంపిణీ చేసారు. అయితే సేకరించిన నివేశస్థలాలను గత ప్రభుత్వ హయాంలో అధికార అండతో కొందరు అక్రమార్కులు రూ.కోట్లు విలువచేసే ఆభూములను ఆక్రమించి సొమ్ము చేసుకున్నారన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం నిర్మించిన బైపాస్ రోడ్డు సమీపంలో జాతీయ రహదారి పక్కనే పేదల కోసమని ప్రభుత్వం గుంజేపల్లి రెవెన్యూ పొలంలోని సర్వే నంబరు 826, 1190-1, 1190-3 లో 22ఎకరాల భూమిని సేకరించింది. ఇందులో నిరుపేద కుటుంబాలతో పాటు హోంగార్డులకు, జర్నలిస్టులకు 2012 నుండి 2019 వరకు అప్పటి కాంగ్రెస్, టిడిపి ప్రభుత్వాలు అర్హులైన లబ్ధిదారులకు మాన్యువల్ పట్టాలు పంపిణీ చేసారు. వీటితోపాటు స్టేడియం నిర్మాణం కోసం 5 ఎకరాలు, భవిష్యత్తు అవసరాల కోసం (ఫ్యూచర్ నీడ్స్) మరికొంత స్థలాన్ని అదేవెంచర్ లో నాలుగు చోట్ల భూమిని కేటాయించారు. ఈ 22 ఎకరాలలో కస్తూరిబా గాంధీ పాఠశాల కొంత భూమి కేటాయించారు. దీంతో ఇది కస్తూర్బా కాలనీగా గుర్తింపు పొందింది. ఇక్కడ కేటాయించిన స్థలంలో స్టేడియం నిర్మించేందుకు ఫిబ్రవరి 2014లో రూ.2.10కోట్ల నిధులతో అప్పటి కేతిరెడ్డివెంకట్రామిరెడ్డి,ఫిబ్రవరి 2019లో గోనుగుంట్ల సూర్యనారాయణలు ఎమ్మెల్యే హోదాలో శిలాఫలకాలను ఆవిష్కరణ చేసారు. కానీ అక్కడ స్టేడియం నిర్మాణం మాత్రం నోచుకోలేదు.

**అధికార అండే ధనార్జితం :** 2019లో వైయస్సార్సీపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొంతమంది భూకబ్జాదారుల కన్ను ఈ కాలనీపై పడింది. ఇంటి పట్టాలు ఉండి హౌసింగ్ మంజూరు కోసం ఎదురుచూస్తూ ఇళ్ళను నిర్మించుకోలేని వారి స్థలాలను కబ్జాచేయడం జరిగిందని బాధితులు గగ్గోలు పెడుతున్నారు. అంతేకాకుండా భవిష్యత్తు అవసరాల కోసం కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని, స్టేడియం స్థలాన్ని కూడా కొందరు వదల్లేదు. దాన్ని కబ్జాచేసి అక్కడ పునాదులను, ఇళ్ళను నిర్మించారు, ఈ అక్రమాలకు అప్పటి రెవెన్యూ అధికారులు సైతం వారికీ అండగా నిలవడంతో కోట్ల రూపాయల విలువైన భూములు అన్యాక్రాంతం అయ్యాయి. కాగా వైసీపీ అధికారంలోకి రాగానే అప్పటి నుండి ప్రభుత్వం మ్యానువల్ పట్టాలకు బ్రేక్ వేసింది. ఆన్లైన్ పట్టాలు మాత్రమే లబ్ధిదారులకు పంపిణీ చేస్తూ వచ్చింది. ముదిగుబ్బలో మాత్రం నవంబర్ 2020, 2021 లలో మాన్యువల్ పట్టాలు పొందినట్లు 2022లో అక్రమార్కులు బినామీల పేర్లతో పట్టాలు తయారు చేశారు. ఆ నకిలీ పట్టాల్లో ఎక్కువ భాగం స్థానికేతరులు ఉన్నారు. కొన్నింటిలో పునాదులు, ఇల్లు నిర్మించుకోగా ఎక్కువ భాగం అమ్మి సొమ్ము చేసుకున్నారు. వీటిలోని కొన్ని ప్లాట్లలో అప్పటికే నిజమైన లబ్ధిదారులు, పునాదులు వేసుకున్న వాటిని సైతం ఆక్రమించి సొమ్ము చేసుకోవడం పలు విమర్శలకు తావిస్తోంది. అక్రమాలపై పోలీస్ స్టేషన్లోనూ, తహసిల్దార్ కార్యాలయాలకు ఫిర్యాదు అందినా, మీడియాలో ప్రత్యేక కథనాలు వచ్చినా స్పందనశూన్యం. అంతేగాక పైన తెలిపిన కస్తూర్బా కాలనీలో 2012 నుండి 2019 వరకు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, గోనుగుంట్ల సూర్యనారాయణ పంపిణీ చేసిన పట్టాల వివరాల రికార్డుల మాయం ఎవరి హస్తం ఉందని పలువురు ప్రశ్నిస్తున్నారు.

**సమాచార హక్కు చట్టంతో కొన్ని అక్రమాలు వెలుగులోకి :** కబ్జాకు సంబంధించిన వివరాలు సేకరించడానికి కొందరు సమాచార హక్కు చట్టం ద్వారా రెవెన్యూ అధికారుల నుంచి తీసుకున్న సమాచారంతో అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. జాతీయ రహదారి ప్రక్కనే కస్తూర్బా కాలనీలో 2018లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ మేరకు పాత్రికేయుల కోసం ఇంటి స్థలాలు కేటాయించారు. ఆ స్థలాలకు జాతీయ రహదారికి మధ్య కొంత స్థలాన్ని ఫోర్ లైన్ జాతీయ రహదారి విస్తరణ కోసం అధికారులు వెంచర్లో వదిలివేసారు.అయితేరోడ్డువిస్తరణ ప్రణాళికాలో భాగంగా ఆ స్థలం కొంత మిగిలిపోయింది. అయితే



ముదిగుబ్బలోని కస్తూర్బా కాలనీ

ఆస్థలంపై కన్నుపడ్డ అక్రమార్కులు మండల రెవెన్యూఅధికారులు, నాయకులు అండతో నకిలీ పట్టాలు తయారు చేసుకుని అక్రమ నిర్మాణాలు మొదలుపెట్టారు. అనంతరం సమాచార హక్కు చట్టందరఖాస్తుకుప్రతిస్పందనగారెవిన్యూ అధికారులు ఇచ్చిన సమాచారంలో స్ర్కూట్ ని అయినా కస్తూరిబా కాలనీ వెంచర్ నందు ఉన్నది 410 ప్లాట్లుమాత్రమేఅనిధ్రువీకరించారు. ఆ సమాచారంలో అక్కడ ఉన్న ఖాళీస్థలం రోడ్డు విస్తరణ కోసం వదిలినట్లు తెలుపుతూ రోడ్డు పోను మిగిలేది కాలనీ అవసరాలకు అని ధ్రువీకరించారు.

**వెంచర్‌లో లేని ప్లాట్ నెంబర్లకు పంచాయతీ అప్రూవల్ :** ముదిగుబ్బ కస్తూర్బా కాలనీ వెంచర్ నందు లేని ప్లాట్ నెంబర్లకు పట్టాలు సృష్టించి, భూకబ్జాదారులు ముదిగుబ్బ మేజర్ పంచాయతీ కార్యాలయంలో నకిలీ ఇంటి పట్టాలకు అప్రూవల్ కూడా అప్పటి పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరితో తీసుకున్న విషయం సమాచార హక్కు చట్టంతో తెలిసింది. పంచాయతీ అప్రూవల్ పై స.హ చట్టం పలువురుకోరగాఅసలురెవెన్యూరికార్డుల్లో ప్రభుత్వం స్రుటిని చేసిన స్కెచ్ లో లేని ప్లాట్ల నంబర్లకు అప్పటి పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి అప్రూవల్ ఇచ్చినట్లుబహిర్గతమైంది.దీనిపై ప్రస్తుత పంచాయితీ కార్యదర్శి, ఈఓఆర్డి, ఇటీవల బదిలీపై వెళ్లిన ఎంపీడీవోకు ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం.

**మంత్రి సత్యకుమార్ , పరిటాల శ్రీరామ్ హామీపై ఆశలు :** గతనెలలో మంత్రి సత్య కుమార్ ముదిగుబ్బ పర్యటనకు రాగా పలువురు కాలనీవాసులు అక్కడి సమస్యలు తెలుపుతూ అవినీతి అక్రమాల గురించి ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన మంత్రి సత్య కుమార్ వీటిపై చర్యలు తీసుకోవాలని అప్పటి సిఐ యతేంద్ర, అప్పటిఇన్చార్జితహసిల్దార్మునిస్వామికి మౌఖికంగా మంత్రి ఆదేశించారు. దానిపై అధికారులు దృష్టి సారించలేకపోవడం శోచనీయం.

## హస్తకళలు, చేనేతకు పూర్వ వైభవం తెస్తున్నాం

**పెనుకొండ నవంబర్ 22 మనంన్యూస్ :** హస్తకళలు, కళాకారులకు పూర్వ వైభవం తెచ్చేందుకు ఎన్డీఏ ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని త్వరలో విదేశాల్లోనూ ఎగ్జిబిషన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర చేనేత, బీసీ సంక్షేమ శాఖా మంత్రి ఎస్.సవిత వెల్లడించారు.శుక్రవారం విజయవాడ పటమటలోని మేరీస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో లేపాక్షి గాంధీ శిల్ప బజార్‌ను మంత్రి సవిత విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్, ఏపీ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ (ఏపీ హెచ్‌డీసీ) లిమిటెడ్ వీసీ, ఎండీ ఎం.విశ్వ, విజయవాడ ఆర్డీవో కె.చైతన్య,తిరునూరి జ్యోత్స్న తదితరులతో కలిసి ప్రారంభించారు. శుక్రవారం నుంచి డిసెంబర్ 1వరకు హస్త కళాభిమానులను అలరించేందుకు దాదాపు 100 స్టాళ్లతో ఏర్పాటుచేసిన గాంధీ శిల్ప బజార్ ఎగ్జిబిషన్‌లో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన హస్తకళాకారులు కళానైపుణ్యంతో తయారుచేసిన వస్తువులను ప్రదర్శన, అమ్మకాలకు అందుబాటులో ఉంచగా వాటిని మంత్రి సవిత ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి తిలకించారు. ఎంబ్రాయిడరీ, గ్రాస్ లీఫ్, ఇమిటేషన్ జువెలరీ, కార్పెట్స్, లెదర్ ఆర్టికల్స్, హ్యాండ్ బ్లాక్ ప్రింటింగ్, టై అండ్ డై చీరలు, ఉడ్ కార్వింగ్, లేస్ బ్యాగులు, డ్రెస్ మెటీరియల్స్, కొండపల్లి బొమ్మలు తదితరాలతో ఏర్పాటు చేసిన స్టాళ్ల ఏర్పాటుదారులతో ముచ్చటించారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ ముఖ్యమంత్రి దిశానిర్దేశం మేరకు మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ఎన్డీయే ప్రభుత్వం విశేష కృషిచేస్తోందని మరుగునపడిన కళలకు జీవం పోస్తోందని పేర్కొన్నారు. హస్తకళలను, చేనేతను ప్రోత్సహించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. చేయిచేయి కలిపి స్వర్ణాంధ్ర ఏ 2047 సాధనకు కలిసికట్టుగా కృషిచేద్దామని పిలుపునిచ్చారు. అయిదు నెలల కాలంలోనే మేరీస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో మూడు ప్రదర్శనలను ఏర్పాటు చేశామని రాష్ట్రంలో లేపాక్షి, ఆప్కో, చేనేత వస్త్రాల అమ్మకాలు పెరిగాయని వివరించారు. రాజమహేంద్రవరం ఎయిర్‌పోర్టులో త్వరలో లేపాక్షి ఎంపోరియంను ఏర్పాటు చేస్తామని అదే విధంగా తిరుపతి, విశాఖ తదితర ప్రాంతాల్లోని ఎంపోరియంలను ఆధునికీకరిస్తామని తెలిపారు. ప్రతి కుటుంబం నుంచి ఓ పారిశ్రామికవేత్త తయారు కావాలనేది ముఖ్యమంత్రి ఆకాంక్ష అని ఎంఎస్ఎంఈలఅభివృద్ధికి,ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు చేయూతనిచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్కో ఎండీ ఆర్.పవనమూర్తి, చేనేత, జౌళి శాఖ అధికారులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ స్థాయికి అనంత అరటి

రావాలంటే ఎగుమతి నాణ్యత రావాలని, దీంతో రైతులకు మంచి దిగుబడితో పాటు మంచి ధర కూడా వస్తుందనే ఆలోచనతో 2016 లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టితో ఆలోచించి రైతులకు అనేక సదుపాయాలు కల్పించారన్నారు. ఇప్పుడు ఫలితాలు కనిపిస్తూ లక్ష టన్నులు ఎగుమతి చేసే స్థాయికి జిల్లా చేరుకోవడం జరిగిందన్నారు.ఇది సీఎం ముందు చూపుతోనే సాధ్యమైందన్నారు. భవిష్యత్తులో 25 నుంచి 30 శాతం వరకు అరటి ఉత్పత్తులను ఎగుమతి చేసే స్థాయికి చేరుకోవాలన్నారు. వచ్చే ఏడాది అరటి ఉత్పత్తుల ఎగుమతిని మరింత పెంచి అనంతపురం జిల్లాకు గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు. ఇందుకు జిల్లా అధికారులు సహకారం అందించాలని కోరారు. పార్లమెంట్లో కూడా జిల్లా నుంచి కిసాన్ రైలు ఏర్పాటు చేసే అంశంపై మాట్లాడడం జరిగిందన్నారు.కిసాన్ రైలును నడిపేందుకు తాము చర్యలు తీసుకుంటామన్నారు. అరటి ఉత్పత్తులను అంతర్జాతీయ స్థాయికి ఎగుమతి చేయడం వల్ల 10 - 15 రూపాయల అధిక ధర రైతులకు లభిస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాను వివిధ ఉద్యాన పంటల ఉత్పత్తికి కేంద్రంగా పరిగణించవచ్చన్నారు.జిల్లాకు ప్రత్యేకమైన వాతావరణ పరిస్థితులు, సామర్థ్యాలు ఉన్నాయన్నారు.ఇవి ఏడాది పొడవునా వివిధ ఉద్యాన పంటల సాగుకు అనుమతిస్తాయన్నారు., ఇది నాణ్యమైన, రుచికరమైన పండ్లను ఉత్పత్తి చేయడానికి ప్రసిద్ధి చెందిందన్నారు. జిల్లాలో తక్కువ వర్ష పాతం, వాతావరణంలో తేమ తక్కువగా ఉంటుందన్నారు. ప్రస్తుతం జిల్లాలో ఉద్యాన పంటలు దాదాపు 1,04,021 హెక్టార్లలో సాగవుతు న్నాయని, దాదాపు 25.95 లక్షల మెట్రిక్ టన్నుల వివిధ పండ్ల దిగుబడిని అందిస్తోందన్నారు. అరటి, మామిడి, దానిమ్మ, సపోటా, బొప్పాయి, జామ, సీతాఫలం, పుచ్చకాయ వంటి ప్రధాన పంటలకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్‌లలో గణనీయమైన డిమాండ్, ప్రజాదరణ ఉందన్నారు. తక్కువ వర్షపాతం, భూగర్భజలాలు పడిపోవడం వంటి ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ, ఉద్యాన శాఖ, సూక్ష్మ నీటిపారుదల పద్ధతులను ఏకీకృతం చేయడంతో, అనంత పురంలోని రైతులు మంచి దిగుబడులతోపాటు ఆదాయాన్ని సాధించడం జరిగిందన్నారు.జిల్లాకు ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ అనే బిరుదును సంపా దించిపెట్టింద న్నారుఅరటిపండు ఎగుమతుల కోసం జనవరి 2020లో



కిసాన్ రైల్ ప్రారంభించడం జరిగిందన్నారు. తదనంతరం దాదాపు 15 మంది ఎగుమతిదారులు దేశాయ్, ఐ ఎన్ ఐ దేహత్, మిస్టర్ బనానా, సహిద్రి, వండర్ బెర్రీ, వైటల్, వెగ్రో, ట్రైడెంట్, బాందన్ మొదలైనవి, అనంతపురం నుండి ఈ ఎగుమతి కార్యకలాపాల్లోకి ప్రవేశించాయన్నారు. ఇతర దేశాలకు సగటున ప్రతి ఏటా 70 వేల మెట్రిక్ టన్నుల ఎగుమతి చేయబడతాయన్నారు. గత ఆరు సంవత్సరాలుగా, ఉత్పాదకత, పండ్ల నాణ్యతను పెంచడానికి అనేక రైతు శిక్షణా కార్యక్రమాలు, పండ్ల సంరక్షణ కార్యకలాపాలు నిర్వహించబడ్డా యన్నారు. ఫలితంగా, ఉత్పాదకత హెక్టారుకు 58 మెట్రిక్ టన్ను నుండి 68 మెట్రిక్ టన్నులకు పెరిగిందన్నారు. జిల్లాకు చెందిన అరటికి ఇతర దేశాల్లో అధిక డిమాండ్ ఉందన్నారు.రైతులకు ప్రీమియం ధరలను అందిస్తోందన్నారు. జిల్లాలో అరటి సాగు విస్తీర్ణం 10,496 హెక్టార్లు ఉందని, 8.31 లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అవుతోందన్నారు. 5,250 మంది రైతులు అరటి సాగు చేస్తున్నారనన్నారు. శుక్రవారం బనానా రైలును ప్రారంభించడం చాలా సంతోషించదగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. తాడిపత్రి మున్సిపల్ చైర్ పర్సన్ జెసి.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ రతనాలసీమయని, బనానా రైలు రైతులకు ఎంతగానో ఉపయోగ పడగలదన్నారు.తాడిపత్రి ప్రాంతం నుంచి విస్తృతంగా అరటి పంట సాగు జరుగుతోందన్నారు. కనుక రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలన్నారు. ఎలాంటి మధ్యవర్తులు లేకుండా పంటను కొనుగోలు చేయడం వల్ల రైతులకు మంచి ధర వస్తుందన్నారు. ఎగుమతి చేయడం వల్ల రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు.వారికి సకాలంలో డబ్బులు అందించాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, న్యూఢిల్లీ ఏపీఈడీఏ జనరల్ మేనేజర్, హైదరాబాద్ కంటైనర్ కార్పొరేషన్/ సీనియర్ జనరల్ మేనేజర్, జాయింట్ కలెక్టర్ లను తాడిపత్రి మున్సిపల్ చైర్ పర్సన్ జెసి ప్రభాకర్ రెడ్డి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో శ్రీకృష్ణ ఇంపెక్స్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్‌డైరెక్టర్ అనిష్ అగర్వాల్, ఆర్డీఓ కేశవనాయుడు,హార్టికల్చర్‌డిడినరసింహారావు, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణచౌదరి,ఎన్ఐసిడిఐఓ రవిశంకర్, ఏపీఎంఐపీ పిడి రఘునాథరెడ్డి, ఎడి ఫిరోజ్ ఖాన్, తాడిపత్రి రైల్వే స్టేషన్ మేనేజర్ అనిల్, కమర్షియల్ ఇన్స్పెక్టర్ హనూప్ కుమార్, ఆయా శాఖల అధికారులు, రైతులు, శ్రీకృష్ణ కంపెనీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# సత్యసాయి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయండి

- పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి ప్రభుత్వ అధికారులకు ఆదేశం - పుట్టపర్తిలో ఏర్పాట్లను పరిశీలించిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



**పుట్టపర్తి నవంబర్ 22 మనంన్యూస్ :** సత్య సాయి బాబా 99వ జన్మదిన వేడుకలు సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పగడ్బందీగా చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. శాసనసభ సమావేశాల సందర్భంగా విజయవాడ నుంచి ఎమ్మెల్యే ఫోన్ ద్వారా అధికారులకు ఏర్పాట్లపై తగిన సూచనలు సలహాలు అందించారు. సత్య సాయి బాబా జన్మదిన వేడుకలకు పుట్టపర్తి ప్రశాంతి నిలయానికి దర్శనం కోసం లక్షలాదిమంది భక్తులు విచ్చేస్తారని అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లను చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పుట్టపర్తి పట్టణ మున్సిపల్ , రెవిన్యూ , విద్యుత్ ,పంచాయతీరాజ్ ,పోలీస్ అధికారులను ఆదేశించారు. భక్తులకు పట్టణంలో త్రాగునీరు, మరుగుదొడ్లు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పుట్టపర్తి పట్టణంలో ఏర్పాట్లను శుక్రవారం మున్సిపల్ అధికారులతో కలిసి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరిశీలించారు. పుట్టపర్తి పట్టణంలోని సత్తెమ్మ గుడి వద్ద త్రాగునీరు ,చిత్రావతి రోడ్డు లోని కర్ణాటక నాగేపల్లి వద్ద వాహనాల పార్కింగ్ మెడికల్ వైద్య శిబిరం, చిత్రావతి నది ఒడ్డున చెత్త చెదారం లేకుండా చూడాలని సూచించారు. చిత్రావతి రోడ్ లో విద్యుత్ అలంకరణతో అందంగా ఉండేలా చూడాలని కోరారు. సాయినగర్ ప్రాంతంలో ఉన్న మురుగు నీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడి నుంచి ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఎలాంటి ప్రవేట్ వాహనాలు లేకుండా చూడాలని పోలీసులకు సూచించారు. కర్ణాటక నాగేపల్లి వద్ద అనారోగ్యంతో బాధపడుతున్న డ్రైవర్ వెంకటరాముడు కుమారుడు హరినీ పరామర్శించి ధైర్యం చెప్పారు. వారికి మాజీ మంత్రి కొంత ఆర్థిక సహాయం అందజేశారు.

**జన్మదిన వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ రత్నా,మాజీ మంత్రి....** సత్యసాయిబాబా 99వ జన్మదిన ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రత్నాతో





పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరిశీలించారు. వేడుకలకు రాష్ట్ర గవర్నర్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరు కానుండడంతో పోలీస్ భద్రత ,భక్తులు రాక సందర్భంగా బారికేడ్లను రక్షణ భద్రత ,వీఐపీల ఏర్పాట్లు, మౌలిక వసతుల కల్పనలో ట్రస్టు తీసుకున్న చర్యలను ట్రస్టు సభ్యులతో అడిగి తెలుసుకున్నారు . అనంతరం భక్తులకు భోజన ఏర్పాట్లు పరిశీలించి అక్కడే సత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాదం ను ఎస్పీతోపాటు మాజీమంత్రి ,పోలీస్ అధికారులు, తీసుకున్నారు. మాజీ మంత్రి తో పాటు మున్సిపల్ డిఈ నరసింహ మూర్తి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రత్నప్ప చౌదరి ,మాజీ మున్సిపల్ చైర్మన్ లు గంగన్న ,బెస్త చలపతి సామకోటి ఆదినారాయణ,టీడీపీ యూత్ లీడర్ పట్టణ 7వ కౌన్సిలర్ లక్ష్మీపతి, గంగాధర్ నాయుడు, అంబులెన్స్ రమేష్ , ముద్దుపాటీ రవి, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి బాబా జయంతి వేడుకలకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్

**అనంతపురం నవంబర్ 22 మనం న్యూస్ ప్రతినిధి** : రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ శనివారం పుట్టపర్తికి విచ్చేయనున్నారు. ఉదయం 9:00 గంటలకు ప్రశాంతినిలయంలో జరుగబోవు శ్రీ సత్య సాయి బాబా 99వ జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొంటారు.మధ్యాహ్నం 2 గంటలకు ధర్మవరంలోని ఎన్. డి.ఏ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.సాయంత్రం 4 గంటలకు ధర్మవరం చెరువును సందర్శించి చెరువు నుంచి ఆయకట్టుకు నీటిని విడుదల చేస్తారు.సాయంత్రం 6 గంటలకు రావుల చెరువును సందర్శించి జలహారతి కార్యక్రమంలో పాల్గొంటారు.

# ఉంతకల్లు రిజర్వాయర్ డిపిఆర్ తయారీకి సిఎం సమ్మతి

- కాలవ శ్రీనివాసులు వెల్లడి



**రాయదుర్గం నవంబర్ 22 మనం న్యూస్ :** తుంగభద్ర ఎగువ కాలువకు అను సంధానంగా రాయదుర్గం నియోజకవర్గం బొమ్మణహల్ మండలం ఉంతకల్లు వద్ద నిర్మించ తలపెట్టిన ప్రతిపాదిత రిజర్వాయర్ సమగ్ర నివేదిక తయారీ కోసం నిధుల విడుదలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమ్మతించినట్లు ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఆయన సమర్పించిన వినతిపై నిధుల విడుదలకు ఉత్తర్వులు ఇచ్చినట్లు కాలవ పేర్కొన్నారు. హెచ్చెల్సీ నీటిని ఉంతకల్లు వద్ద నిలువ చేసుకుంటే జిల్లాలో ఎక్కడ, ఎప్పుడు అవసరమొచ్చిన వినియోగించునే వెసులు బాటు కలుగుతుందన్నారు.ఉంతకల్లు-నెమకల్లు గ్రామాల మధ్య సుమారు 5 టి.ఎం.సి.ల సామ ర్థ్యంతో బ్యాలెన్సింగ్ రిజర్వాయరు నిర్మాణానికి గతంలో తాను మంత్రిగా ఉన్నప్పుడు ప్రతిపాదిం చాన న్నారు. దీని సాధ్యాసాధ్యాలపై డి.పి.ఆర్ తయారు చేయాలని 2018 అక్టోబర్ 31న అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం జి.ఓ. విడుదల చేసిందన్నారు. నివేదిక రూపొందిస్తున్న సంస్థకు చెల్లించాల్సిన రూ. 2.80 కోట్ల నిధులను గత వైసీపీ ప్రభుత్వం విడుదల చేయలేదన్నారు. ఫలితంగా డి.పి.ఆర్ సిద్ధం కాలేదన్నారు. గతంలో ముఖ్యమంత్రి హోదాలో జగన్మోహన్ రెడ్డి రాయదుర్గం పర్యటనలో ఉంతకల్లు రిజర్వాయరు నిర్మాణానికి హామీ ఇచ్చినా, అడుగు ముందుకు పడలేదన్నారు. కనీసం డి.పి.ఆర్ తయారీకి కూడా నిధులివ్వక పోవడం దుర్మార్గ మన్నారు. ఈ నేపథ్యంలో తాను ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉంతకల్లు రిజర్వాయరు అవసరాన్ని వివరించానన్నారు. దీంతో ఆయన డి.పి.ఆర్ తయారీకి అంగీకరించి, అందుకు అవసరమయ్యే నిధుల విడుదలకు సమ్మతించారని కాలవ శ్రీనివాసులు వివరించారు.

# టిడిపితోనే యాదవుల అభివృద్ధి

రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్యకు ఘన సన్మానం

**సోమందేపల్లి టౌన్ నవంబర్ 22 మనం న్యూస్** : బీసీలకు మారుపేరు టిడిపి పార్టీ. 40 ఏళ్ల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో బీసీలకు పెద్దపెద్ద వేసింది టిడిపి నే. టిడిపి వ్యవస్థాపకులు శ్రీ నందమూరి తారక రామారావు 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించి బీసీలకు రాజ్యాధికారం కట్టబెట్టాలని యోచనతో నాడు దాదాపు 60 శాతం పైగా బీసీలకుటిడిపి టికెట్లు కేటాయించి ఎమ్మెల్యేలుగా గెలిపించుకోవడం జరిగింది.నాటి ఆనవాయితీని ఈనాటి వరకు ప్రస్తుత తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆచరణలో పెట్టడం గమనార్హం. ఈ సందర్భంలోనే బీసీలకు పెద్దపీట వేయాలని సంకల్పంతో అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పిస్తూ ముందుకెళుతున్నారు. అందులో భాగంగా పెనుగొండ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కేశవయ్యను రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించారు. ఈ సందర్భంగా,పెనుకొండలోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా సోమందేపల్లి యాదవ సంఘం నాయకులు సత్యసాయి జిల్లా యాదవ కుల



సంఘ ఉపాధ్యక్షులు మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో పలువురు యాదవులు ఆయనను కలిసి సెలవాతో సత్కరించి, పూలమాలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలోఅమరప్ప యాదవ్, గోపాల్ యాదవ్, నరసింహమూర్తి యాదవ్, రాజగోపాల్ యాదవ్, శ్రీనివాసులు యాదవ్, మైలర్ యాదవ్, రవి యాదవ్, ఓబులేష్ యాదవ్, మనోహర్ యాదవ్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి కేశవయ్య చేసిన సేవలను కొనియాడారు.

# వాల్మీకి నేతలకు ఘన సన్మానం

- ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ
- ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజుకు సన్మానం



**సోమందేపల్లి టౌన్ నవంబర్ 22 మనంన్యూస్ :** రాష్ట్ర చరిత్రలో వాల్మీకులకు పెద్దపీట వేసింది తెలుగుదేశం పార్టీ. ఇటీవలే అనంతపురం పార్లమెంటు సభ్యులుగా అంబికా లక్ష్మీనారాయణ ఘనమైన మెజార్టీతో గెలుపొందడం జరిగింది. అదే తరహాలో కడప ఆర్టీసీ రీజినల్ చైర్మన్గా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పూలనాగరాజు నియమితులయ్యారు. రాష్ట్రవాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు ఆధ్వర్యంలో పలువురు వాల్మీకి నాయకులతో పాటు తెలుగుదేశం నాయకులు కలిసి సత్కరించి సన్మానం చేయడం జరిగింది. సన్మాన కార్యక్రమంలోమాజీ జెడ్పిటిసిలు ఆర్ వెంకటరమణ, పరిగి సూర్యనారాయణ, హిందూపురం ఆదినారాయణ, కరెంటు శీను, బెల్లాల చెరువు చంద్ర, రుద్దం మాజీ జెడ్పి చిన్నపయ్య, మరికొందరు నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని, కార్యకర్తల మనోభావాలు కనుగుణంగా పనిచేయాలని, తెలుగుదేశం పార్టీ బలోపేతమే లక్ష్యంగాముందుకుదూసుకెళ్లాలని నాయకులు వారికి సూచించడం జరిగింది.



# భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి గీతం ఆవిష్కరణ

**ఓడిచెరువు, నవంబర్ 22 మనంన్యూస్ :** మండల సమీపంలోని ఎం. కొత్తపల్లి బండపై వెలసిన శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవస్థానంలో శుక్రవారం అయ్యప్ప మాల దారులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి అడవిలో అందగాడు అయ్యప్పస్వామి తెలుగు పాటను శుక్రవారం మండల తహశీల్దార్ అనంతాచారి,అఖిల భారతీయ అయ్యప్పధర్మ ప్రచారసభ రాష్ట్ర అధ్యక్షులు హరిప్రసాద్ బెల్లపు,సొసైటీ బ్యాంక్ మేనేజర్ వెంకటాచలం సమక్షంలో ఆవిష్కరించగా సొసైటీ మాజీ అధ్యక్షులు పిట్టా ప్రభాకర్ రెడ్డి,రిటైర్డ్ టీచర్ రామచంద్రారెడ్డి,నాగేశ్వరయ్య, టైలర్ నిజాం,మాతృశ్రీ వృద్ధాశ్రమం నిర్వాహకురాలు అరుణజ్యోతి,జోగి శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కోడూరు శ్రీకాంత్, అమ్మ ప్రశాంతి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు నాగేష్,గౌడ్ తదితరులు పాల్గొని రచయిత లవ్లీ లక్ష్మణ్ ను సన్మానించినట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు తెలిపారు.గత 2022 లో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామివారి దేవస్థానంలో మాలధారణ దీక్ష చేసి శబరిమల అయ్యప్పస్వామి దర్శనం అనంతరం కొద్దిరోజులకే తమిళ రచయితగా అవకాశం వచ్చిందని తమిళనాడుకు చెందిన లవ్లీ లక్ష్మణ్ ఈసందర్భంగా తెలిపారు.వక్తలు మాట్లాడుతూ తమిళనాడుకు చెందిన లవ్లీ లక్ష్మణ్ రాసిన పాట తెలుగులో తొలిసారిగా పాడడం అభినందనీయమని, శ్రీ సత్యసాయి జిల్లాలో ఓడిచెరువు బండపై శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయ విశిష్టతను రాష్ట్ర సరిహద్దులు దాటి పొరుగు రాష్ట్రాలలో పాట ద్వారా భక్తిశ్రద్ధలతో రచయిత లవ్లీ లక్ష్మణ్ పాడడం ఆనందంగా ఉందని ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు, ఆలయ సేవకులు హర్షం రచయిత లవ్లీ లక్ష్మణ్ కు, సంగీత దర్శకులు అజీమ్ రాజుకు,చిన్నారి అష్మాకి ధన్యవాదాలు తెలిపారు.దిగువపల్లి గ్రామ అయ్యప్పస్వామి మాలధారులు,భక్తులు 400 మందికి అన్నదానం ఏర్పాటు చేశారన్నారు.



# ప్రజాపక్షం ప్రభుత్వ లక్ష్యం

– ప్రజా సమస్యలు పరిష్కరించడానికే రెవిన్యూ సదస్సులు – రాష్ట్ర కుంచిటివక్కలిగ సాధికారత కన్వీనర్ వీఎం పాండురంగప్ప



**రొళ్ల, నవంబర్ 22,మనంన్యూస్:** ప్రజా పక్షం ప్రభుత్వ లక్ష్యం దానిలో భాగంగానే ప్రజల సమస్యలు పరిష్కరించడానికే రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత కన్వీనర్ వీఎం పాండు రంగప్ప తెలిపారు. రొళ్ల మండలంలోని, పంచాయతీ కేంద్రమైన హెూట్టే బెట్ట గ్రామ సచివాలయంలో శుక్రవారం రెవెన్యూ గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఉన్న భూసమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామ సభలు ఏర్పాటు చేసిందన్నారు.ప్రజాపక్షం – ప్రభుత్వ లక్ష్యం అన్న నినాదంతో గతంలో ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే కార్యాలయాల చుట్టూ తిరిగేలా ఉండేదని చాలా ఇబ్బందులు పడే వారన్నారు అది గ్రహించిన ప్రభుత్వం ప్రజల వద్దకు అధికారులే వెళ్లి ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా లక్ష్యం పెట్టుకునిందని అందులో భాగంగానే పంచాయితిలో భూ సమస్యను పరిష్కరించడానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంద న్నారు. ఈ గ్రామ సభలో వచ్చిన ఫిర్యాదులను మూడు నెలల్లోగా పరిష్కారించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. భూములకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని తహసీల్దార్ షేక్షా వలీకి సమస్యల తోకూడిన వినతి పత్రాలు సమర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్ర మంలో తహసీల్దార్ షేక్షావాలి, టిడిపి జిల్లా కార్యదర్శి ఎస్.రవిభూషణ్, మం డల పార్టీ కన్వీనర్ దాసిరెడ్డి,టీడీపీ నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామ పంచా యితీ రైతులు,రెవెన్యూ సిబ్బంది రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎపిఎస్ఆర్‌టిసి కడప రీజినల్ చైర్మన్ పూల నాగరాజుకు శుభాకాంక్షలు

– మాజీ ఎమ్మెల్యే ఈరన్న



**అమరాపురం, నవంబర్ 22, మనంన్యూస్:** ఎపిఎస్ఆర్‌టిసి కడప రీజినల్ చైర్మన్‌గా బాధ్యతలను స్వీకరించిన జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పూల నాగరాజు కు మడకశిర మాజీ ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కేంద్రమైన అనంత పురము ఏపీఎస్ ఆర్టీసి భవన్ లో శుక్రవారం చైర్మన్ పూల నాగరాజు తన బాధ్యతలను స్వీకరించిన శుభ సందర్బంగా ఈరన్న మర్యాద పూర్వకంగా కలసి శాలువా కప్పి,పూలబొకేనందించిఘనంగాసత్కరించారు.హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని మాజీ ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ ప్రతినిధులు, వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

## పలమనేరు వైసిపి సర్వ సభ్యుల సమావేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి



**మడకశిర, నవంబర్ 22,మనంన్యూస్:** చిత్తూరు జిల్లా, పలమనేరు నియోజకవర్గం వైసిపి సర్వసభ్యుల సమావేశానికి పలమనేరు, మడకశిర మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి హాజరయ్యారు. చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పలమనేరులో జరిగిన ప్రత్యేక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి చేసిన ప్రసంగం పార్టీ శ్రేణులను ఎంతగానో ఆకట్టుకుంది. చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ పార్టీ పాత కొత్త ముఖ్య నేతలతో, సీనియర్ నాయకులు, కార్యకర్తల సమావేశంనకు హాజరైన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి మాట్లాడుతూ పార్టీ బలోపేతం నకు మనందరం సమన్వ యంతో కలసికట్టుగా కృషి చేయాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్ర మంలో చిత్తూరు జిల్లాతో పాటు పలమనేరు నియోజక వర్గంలోని ప్రజాప్రతి నిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామికి ఘన స్వాగతం పలికారు.

## రాయితీ వేరుశెనగ విత్తనకాయలను రైతులు సద్వినియోగం చేసుకోండి

– ఎఓ వడ్డే తిమ్మప్ప



**మడకశిర, నవంబర్ 22,మనంన్యూస్:** ఈ రబీ సీజన్లో వేరుశెనగ పంట సాగుచేసే రైతులకు ప్రభుత్వం 40శాతం రాయితీతో పంపిణీ చేస్తున్న విత్తన కాయలనురైతులుసద్వినియోగం చేసుకోవాల్సిందిగా మండల వ్యవసాయశాఖ అధికారివడ్డేతిమ్మప్ప తెలిపారు. మడకశిర మండలం, పంచాయతీ కేంద్రమైన మెళవాయి రైతు సేవకేంద్రంలో శుక్రవారం రైతులకు విత్తన కాయలు పంపిణీ చేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజన్లో బోరు బావులు ఉన్న రైతులు వేరుశనగ పంట సాగుచేసుకునే రైతులు ఇది వరకే రైతు సేవా కేంద్రంలో ముందుగానే డబ్బులు కట్టి రిజిస్ట్రేషన్ చేయించు కున్న రైతులకు మండలంలోనిఅన్నిరైతు సేవా కేంద్రాలలో రైయితీ వేరుశనగ విత్తనకాయలను పంపిణీచేయడంజరిగిందన్నారు.అర్హులైన, ఆసక్తిగల రైతులకు విత్తన కాయలు పంపిణీ చేయనున్నట్లు ఎఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుసేవా కేంద్రం ఇంచార్జి లావణ్య, అధికారపార్టీకి చెందిన నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర వృద్ధాశ్రమంలో వృద్దులకు దుప్పట్లు పంపిణీ



**మడకశిర, నవంబర్ 22,మనంన్యూస్:** మడకశిర మండలం ఆమిదాల గొంది గ్రామములో వుండు శ్రీ వేంకటేశ్వర వృద్ధాశ్రమం నందు శుక్రవారం వృద్ధులకి దుప్పట్లు పంపిణీ చేసినట్లు వృద్ధాశ్రమం నిర్వాహకుడు తిమ్మారెడ్డి తెలిపాడు. ఆయన మాట్లాడుతూ కర్ణాటకలోని పావగడ తాలూకా,కొడుమడుగు గ్రామములోవుండు హరీకృష్ణారెడ్డి, కల్యాణి దంపతుల కుమారుడు వేద్ ఆర్యన్ రెడ్డిపుట్టినరోజుసందర్భంగాఆశ్రమంలోనివృద్దులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనంతరం వృద్దులకుఅన్నదానంచేసిపండ్లు స్వీట్లు పంచి పెట్టా రన్నారు. దాతలుకువృద్ధాశ్రమంఅధ్యక్షుడుప్రత్యేకకృతజ్ఞతలు తెలియచేసారు,

## ఎస్సీ వర్గీకరణపట్ల కమిషన్ ఏర్పాటును స్వాగతిస్తున్నాం

– డిఎచ్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎంఆర్ హనుమంతు



**మడకశిర, నవంబర్ 22,మనంన్యూస్:** ఎస్సీ వర్గీకరణ పట్ల ప్రభుత్వం కమిషన్ ఏర్పాటుకు చేసిన ప్రకటనను స్వాగటిస్తున్నామని డిఎచ్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎంఆర్ హనుమంతు తెలిపాడు. శుక్రవారం తన కార్యాలయంలో విలేక రు లతో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన గడువు కంటే ముందుగానే ఎస్సీ వర్గీకరణ విషయంపై పరిశీలనకు నియమించిన రాజీవ్ రంజన్ కమిషన్ నివేదిక సమర్పించాలన్నారు. ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. వర్గీకరణకు సీఎం చంద్ర బాబు తొలి నుంచి మద్దతు తెలుపుతూ అండగా నిలవడం హర్షించదగ్గ విషయమన్నారు. మరి ముఖ్యంగా 2000సంవత్సరంలోనే ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసి దాదాపు 22500 ఉద్యోగాలు రావడానికి కృషి చేసిన చంద్రబాబు నాయుడుకుఆయనప్రతేక ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ పై క్షుణ్ణంగా అధ్యయనం చేసి ఆ నివేదిక ఇవ్వాడానికి కమిషన్ కు ప్రభుత్వం 60 రోజుల గడువు ఇచ్చిందని అంతకంటే తక్కువ సమయం లోనే నివేదికను ప్రభుత్వానికి సమర్పించుటకు రాజీవ్ రంజన్ కమిటీ కృషి చేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ పూర్తి అమలు పరచినతర్వాతే ఉద్యోగాల నోటిఫికేషన్లు జారీ చేయాలని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబులు తీసుకున్న నిర్ణ యాన్ని అభినందిస్తు న్నామని దళిత హక్కుల పరిరక్షణ సమితి(డిఎచ్ పిఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు ఎంఆర్ హనుమంతు వివరించాడు.

## తిరుమల శ్రీవారి దర్శనం కోసం వచ్చే వారికి అదిరిపోయే శుభవార్త

– వృద్దులకు ఉచిత దర్శనం నిర్ణయం శుభపరిణామం – ఎమ్మెల్యే టిటిడి సభ్యులు ఎంఎస్ రాజు



**మడకశిర, నవంబర్ 22, మనంన్యూస్:** తిరుమలలో కలియుగ వైకుంఠం శ్రీవారిని దర్శించుకోవడానికి వచ్చే వృద్దులకు ఉచిత దర్శన భాగ్యం కల్పించడం హర్షించదగ్గ విషయమని మడకశిర ఎమ్మెల్యే, తిరుమలతిరుపతి దేవస్థానములు పాలక మండలి సభ్యులు ఎంఎస్ రాజు తెలిపారు. శుక్రవారం ఆయన మనం ప్రతినిధితో ఫోన్లో మాట్లాడారు. శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం తెలుగు రాష్ట్రాలనుంచే కాకుండా దేశ విశేశాల నుంచి కూడా ఎంతో మంది భక్తులు వస్తుంటారు. ఇక వీరిలో శ్రీవారిని దర్శించుకోవాలని ఎంతో తాపత్రయం ఉన్న వృద్దులకు స్వామివారి దర్శనంకోసం టిటిడి వారికి శుభవార్త చెప్పడం హర్షించదగ్గ విషయమన్నారు. సీనియర్ సిటిజన్ లకు స్వామి దర్శనం ఉచితంగా అందించడం కోసం టిటిడి రెండు స్లాట్లను కేటాయించడం జరిగిందన్నారు. దింతో సీనియర్ సిటీజన్లు ఈజీగా స్వామి వారిని దర్శించుకునేందుకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఉదయం 10గంటలకు, మధ్యాహ్నం 3గంటలకు రెండు స్లాట్లకు కేటాయించిన టీటీడీ వృద్దులకు శ్రీవారి ఉచిత దర్శనం శీగ్రంగా జరగడం కోసం తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. దీనికోసం వృద్దులు ఫోటో ఐడితో పాటు వయసును నిర్ధారించే రుజువు కూడా సమర్పించాలి. వారికి దర్శనం సులభం అవుతుందన్నారు. ఎస్ 1కౌంటర్ వద్దకు వెళ్లి అన్ని వివరాలను నివేదిస్తే సరిపోతుందన్నారు. వంతెన దిగువన ఉన్న గ్యాలరీ నుంచి ఆలయం కుడి గోడవద్ద రహదారిని దాటితే చాలన్నారు. అక్కడ వృద్దులు దర్శనం కోసం వేచిచూసే సౌకర్యాలను కల్పిస్తారన్నారు. వారు దర్శనంనకు వేచి ఉండడానికి అనుగుణంగా సీటింగ్ సౌకర్యం కూడా ఉంటుందన్నారు. వృద్దులు కూర్చున్న చోటికే ఆహారం వేడి సాంబారు, అన్నం, పెరుగన్నం, వేడి పాలు వారి వద్దకే సిబ్బంది అందించే విదంగా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఇక దర్శనం అనంతరం ఆలయం నుండి బయటకు వచ్చిన తర్వాత వీరిని డ్రాప్ చేయానికి బ్యాటరీ వాహనం అందుబాటులో ఉంటుందన్నారు. ఎటువంటి వత్తిడి, అసౌకర్యం లేకుండా వృద్దులు స్వామి వారిని దర్శించుకోవడానికి అన్ని ఏర్పాట్లను టీటీడీ సిద్ధం చేసిందన్నారు. వృద్దులు దర్శన వివరాలు కోసం హెల్ప్ నంబర్:0877227777.వృద్దులు దర్శనానికి లోపాలకి వెళ్లిన తర్వాత 30నిమిషాలుతర్వాత శ్రీవారిని దర్శించుకుని బయటకి వెళ్లిపోవడానికి ఈ నంబర్ ను సంప్రదించాలన్నారు. శ్రీ వారి దర్శనం వచ్చే వృద్దులు ఏ చింత లేకుండా ప్రశాంతంగా తిరుమల స్వామి వారిని దర్శించుకోవచ్చని రాజు వివరించారు.

# రాప్తాడులో జాకీ పరిశ్రమ నెలకొల్పుతాం



**రాప్తాడు, నవంబర్ 22, మనంన్యూస్:** రాప్తాడు మండల కేంద్రంలో జాకీ పరిశ్రమను నెలకొల్పి మహిళలకు ఉపాధి కల్పిస్తామని తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కొండప్ప, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం రాప్తాడు జాకీ పరిశ్రమకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. తెదేపా నాయకులు మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి వచ్చినప్పుడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి జాకీ పరిశ్రమను రాకుండా చేశారన్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీత జాకీ పరిశ్రమ నెలకొలపాలని అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు విన్నవించారన్నారు. చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే పరిటాలసునీత ఆధ్వర్యంలో జాకీ పరిశ్రమంలో నెలకొల్పి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు గోనిపట్ల శ్రీనివాసులు, గేటు సత్తి, కృష్ణయ్య, నారాయణస్వామి, నారాయణస్వామి, బీరన్న, లక్ష్మన్న, మోహన్‌రెడ్డి,సర్పంచ్‌తిరుపాలు, సూరి,నరేంద్ర,శ్రీనా, పలువురు పాల్గొన్నారు.

# రబీ ప్రభుత్వ రాయితీ వేరుశనగ విత్తన కాయలు పంపిణీ ప్రారంభం

– మండల వ్యవసాయ అధికారి మంజునాథ్



**అమరాపురం, నవంబర్ 22,మనంన్యూస్:** రబీ సీజన్లో వేరుశనగ పంట సాగుచేసే రైతులకు ప్రభుత్వ రాయితీ వేరుశనగ విత్తన కాయలు పంపిణీ ప్రారంభించినట్లు మండల వ్యవసాయశాఖ అధికారి మంజునాథ్ తెలిపారు.అమరాపురం రైతుసేవా కేంద్రంలో శుక్రవారం ఎఓతో పాటు మాజీ జడ్పీటీసీ, టిడిపి సీనియర్ నాయకుడు కే. నరసింహమూర్తి, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, మండల కన్వీనర్ గణేష్, మద్దనకుంట మాజీ సర్పంచ్ శకునప్ప తదితరులు కలిసి రైతులకు విత్తన కాయలు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఎఓ మాట్లాడుతూ అమరాపురం మండలానికి రబీకి 350 క్వింటాళ్ళు వేరుశెనగ విత్తన కాయలు వచ్చాయాన్నారు. ప్రతి రైతు సేవా కేంద్రం నందు 22 క్వింటాళ్ల చొప్పున ఇవ్వడం జరిగిందన్నారు. నేటి నుంచి మండలంలో విత్తన వేరుశనగ కాయలను బోరు బావులు కింద సాగు చేసుకోవడానికి రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 30కేజీ బస్తా వేరుశెనగ ధర రూ 1728/ ప్రకారం ఒక రైతుకి గరిష్టంగా మూడు బస్తాలు వేరుసెనగ విత్తన కాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం ఇంచార్జి మహాలక్ష్మి ,మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు బంగారుపాళ్యం తిప్పేస్వామి,తదితరులు రైతులు పాల్గొన్నారు.

# ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి రూ. 50 లక్షల నిధులు మంజూరు

**ధర్మవరం నవంబర్ 22 మనంన్యూస్ :** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి రూ. 50 లక్షలు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సి. ఎస్.ఆర్ ద్వారా నిధులు మంజూరు చేయించారు. శుక్రవారం మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ మాధవి,ఐఓసీ జిల్లా సేల్స్ మేనేజర్ మహేష్ లు సమావేశమై ధర్మవరం ప్రభుత్వ అస్పత్రి అభివృద్ధి గురించి చర్చించారు.



సమావేశంలో ఆసుపత్రికి అవసర మైన వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలోమెరుగైనవైద్యసౌకర్యాలు కల్పించడానికి ఈ నిధులు ఉపయోగ పడతా యన్నారు. గడచిన కొద్దికాలంగా ఆసుపత్రిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తాయన్నారు. అలాగే అందరి సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా ప్రభుత్వ ఆసుపత్రిని తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఇదే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జి హరీష్ బాబు పేర్కొన్నారు.

# గుత్తిలో అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన అడిషనల్ సిడిపిఓ



**గుత్తి రూరల్ నవంబర్ 22 మనంన్యూస్** : గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎస్బిఐ బ్యాక్ సైడ్ గల అంగన్వాడీ సెంటర్ ని శుక్రవారం అడిషనల్ సిడిపిఓ నాగమణి తనిఖీ చేశారు. ముందుగా విద్యార్థుల హాజరు పట్టికను, ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు.అనంతరం ఉపాధ్యాయుల సమయ పాలన పాటించాలని, విద్యార్థులకు రైమ్స్ ద్వారా బోధన అందించాలని, గర్భవతులకు సరైన పౌష్టికాహారాన్ని అందించాలని తెలిపారు.

# గుత్తి ప్రభుత్వ వైద్యశాలలో గర్భవతులకు అన్నదాన కార్యక్రమం

గుత్తి రూరల్ నవంబర్ 22 మనంన్యూస్ : అనంతపురం జిల్లా గుత్తి పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రి నందు శుక్రవారం గర్భిణీ స్త్రీలకు ఉచిత భోజనం కార్యక్రమం ను తొండపాడు చిన్న రెడ్డి యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ ఎల్లప్ప, చిన్న రెడ్డి యాదవ్ టీడీపీ నాయకులతో కలిసి పౌష్టికాహారం అందజేశారు.వారు మాట్లాడుతూఎమ్మెల్యే గుమ్మనూరుజయరాం తల్లి శారదమ్మగుమ్మనూరునారాయణస్వామిత్రివేణిజ్ఞాపకార్థకంగా ప్రతి శుక్రవారం అన్నదాన కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,బిజెపి కార్యకర్తలు ,జనసేన సైనికులు పాల్గొన్నారు.



# ఆర్జిత సెలవుల నగదు బకాయిలు చెల్లించాలి : ఎస్టీయూ

**అనంతపురం, నవంబర్ 22, మనంన్యూస్** : కనేకల్ మండలంలో శుక్రవారం ఎస్టీయూ సభ్యత్వ స్వీకరణ, సమస్యల సేకరణను హనకనహాల్, సొల్లాపురం, హనుమాపురం, కనేకల్ బాలురు, బాలికలు, ఉర్దూ, ఉడేగోళం, కనేకల్‌లోని ప్రాథమిక పాఠశాలల్లో కార్యక్రమం చేపటట్టారు. ఈ సందర్భంగా ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎన్.రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. రామాంజనేయులు మట్లాడుతూ దీర్ఘ కాలంగా పెండిరగ్‌లో ఉన్న ఆర్జిత శెలవుల నగదు బకాయిలు తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే జీఓ 117ను రద్దు చేయాలని, పాఠశాలల సమయపాలన పెంచే కార్యక్రమాన్ని విరమించి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఇబ్బంది పెట్టే కార్యక్రమాన్ని విరమించాలన్నారు. 12వ పీఆర్సీ ఆలస్యం అవుతున్న నేపథ్యంలో 30శాతం ఐఆర్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్‌లుగా పదోన్నతి కల్పించాలని, కేజీబీవీ స్టాఫ్‌కు ఎంటీఎస్ అమలు చేయాలని, మున్సిపల్ టీచర్లకు స్కూలు అసిస్టెంట్‌ల పదోన్నతులు ఇవ్వాలని, ఉపాధ్యాయుల బదిలీలు వేసవి సెలవులలో చేపట్టడానికి బదిలీల చట్టము తేవాలని, పీఎఫ్‌ను ఆన్‌లైన్‌లో పొందుపరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ మండల సీనియర్ నాయకులు పి.కిరణ్, జి.గోవిందు తదితరులు పాల్గొన్నారు.



# పూల నాగరాజును సత్కరించిన వడ్డెర నేతలు



**అనంతపురం, నవంబర్ 22 మనంన్యూస్** : ఆర్టీసీ రీజియన్ కడప జోన్ చైర్మన్‌గాపూలనాగరాజుశుక్రవారంబాధ్యతలు స్వీకరించిన శుభ సంద ర్భంగా వడ్డెర సంక్షేమ సంఘం నేతలు జరిపిటి కృష్ణమూర్తి, వడ్డే సిమెంట్ పోలన్నలు మర్యాదపూర్వకంగాకలిసిపుష్పగుచ్ఛంఅందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో ప్రతి ఒక్క కార్యకర్తకు సముచిత స్థానం ఉంటుం దని, ఆర్టీసీ రీజియన్ కడప జోన్ చైర్మన్‌గా పూల నాగరాజు బాధ్యతలు స్వీకరించడం శుభ పరిణామం అన్నారు. ఆయన మరిన్నిపదవులుఅలంకరించాలనిఆకాంక్షించారు.రాష్ట్రఅభివృద్ధి జరగాలన్నా.. బడుగులఅభివృద్ధిచెందాలన్నా.. ఒక్క తెలుగుదేశం ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని వారి పేర్కొన్నారు.

# హిందూపురం ప్రముఖ వైద్యనిపుణులు డాక్టర్ బాలాజీ సోదరుడు రమావత్ బాబులాల్‌కు నివాళులు

– సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి



**మడకశిర, నవంబర్ 22,మనంన్యూస్:** హిందూపురం పట్టణంలోని బాలాజీ మల్టి స్పెషాలిటి హాస్పిటల్ నిర్వాహకులు ప్రముఖ ఆర్థోపెడ్ వైద్య నిపుణులు డాక్టర్ బాలాజీ సోదరుడు దివంగత రమావత్ బాబులాల్ కు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి ఘన నివాళులు అరించారు. హిందూ పురంలో శుక్రవారం జరిగిన బాబులాల్ వైకుంఠ సమరాధన కార్యక్రమంనకు రఘువీరా రెడ్డితో పాటు సినీ హీరో నరేష్ తదితరులు హాజరై కీర్తిశేషులు రమావత్ బాబులాల్ చిత్రపటానికి పూలమా లవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలాజీ, సేవ మం దిర్ కేటీ శ్రీధర్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బిఎల్వోలు ఓటు నమోదులో పాల్గొనాలి

**రాప్తాడు, నవంబర్ 22, మనంన్యూస్** : రాప్తాడు మండలంలోని పోలింగ్ కేంద్రాలలో బిఎల్‌వోలు శని ఆదివారాలలో తప్పనిసరిగా హాజరై ఓటు నమోదుకార్యక్రమంలోపాల్గొని ఎన్నికల అధికారుల ఆదేశాలను పాటించాలని ప్రత్యేక అధికారి రమేష్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి రమేష్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాప్తాడు నియోజకవర్గంలోని బిఎల్‌ఓ లు నవంబరు 23, 24 వ తేదీలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటు నమోదులో పాల్గొనాలన్నారు. ప్రతి ఒక్క బిఎల్‌ఓ లకు కేటాయించిన పోలింగ్ కేంద్రము లో తప్పకుండా హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయకుమారి రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



# అంగన్వాడి అధ్యక్షురాలుగా శోభమ్మ కార్యదర్శిగా అరుణ ఏకగ్రీవంగా ఎంపిక



**హిందూపురం నవంబర్ 22 మనంన్యూస్ :** ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ సమావేశం సాయిరాం ఫంక్షన్ హాల్ లో సమావేశం జరిగినది. ఈ సమావేశంలో వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి సమస్యల పరిష్కారం కోసం రాబోయే రోజుల్లో పోరాటాల గురించి నాయకులుమాట్లాడడంజరిగింది. ఈసమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జడ్పీ శ్రీనివాసులు, సిఐటియు మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, హిందూపురం సిఐటియు హిందూపురం పట్టణ నాయకులు విఆర్‌రాము,రాజప్ప,రామకృష్ణ,అంగన్వాడివర్కర్స్అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీదేవి,కోశాధికారి శ్రీదేవి పాల్గొన్నారు. అదే విదంగా హిందూపురం ప్రాజెక్టు నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షురాలుగా శోభమ్మ కార్యదర్శిగా అరుణ,కోశాధికారిగా శశికళ ఉపాధ్యక్షులుగా మంజుల, సహకార్యదర్శిగాజయసుధ,కమిటీసభ్యులుసుప్రజ,మాధవి, భాగ్యమ్మ, మంజుల,శాంతమ్మ, శివమ్మ, భారతి, శ్రీవల్లి, అంజలీదేవితో సహా 26 మందిని జనరల్ బాడీ సమావేశంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అపార్‌ను వేగవంతం చేయండి

### కదిరి ఆర్డీవో వివిఎస్ శర్మ



**ఆమడగూరు, నవంబర్ 22 మనంన్యూస్** : విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అపార్‌ను వేగవంతం చేయాలని కదిరి ఆర్డీవో వీవీఎస్ శర్మ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పూలకుంట్లపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. తొలిత పాఠ శాలలో మౌలికసదుపాయాలైన త్రాగునీరు, మరుగుదొడ్లు, మధ్యాహ్న భోజన పథకాన్ని ఆర్డీవో పరిశీలించారు. పాఠశాలలోని ఉపాధ్యా యల హాజరు పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో వివిఎస్ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వంవిద్యార్థులభవిష్యత్తుదృష్ట్యా ఆపార్ పథకాన్ని తీసుకొచ్చిందని ఈ పథకాన్ని ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రతి విద్యార్థికి సద్వినియోగంఅదేవిధంగాఅపార్‌ను పూర్తి చేయాలన్నారు. ఆఫర్ పై విద్యార్థులకు ఎలాంటిఇబ్బందులుతలెత్తకుండాచూడవలసినబాధ్యతపాఠశాల ప్రధానోపాధ్యాయులుదే అన్నారు. త్వరలో జరగబోయే 10వ తరగతి పరీక్షలు సందర్భంగా విద్యార్థులు కష్టపడి ఇష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్ర మంలోడిప్యూటీ తహసిల్దార్ మహేశ్వర్ రెడ్డి, ఎంఈఓ జిలాన్ భాష, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.



# రేషన్ షాపులకు100% సరుకులు సరఫరా చేయాలి

**రాప్తాడు, నవంబర్ 22, మనంన్యూస్:** రాప్తాడు మండలం రేషన్ షాపులకు100% నిత్యవసర సరుకులను సరఫరా చేయాలని రేషన్ షాపుల డీలర్లు తహసిల్దార్ విజయ కుమారిని కోరారు. శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో రేషన్ షాపుల డీలర్లు మాట్లాడుతూ ప్రతినెల స్టాక్ పాయింట్ నుంచి కంది బ్యాళ్లు 75% శాతమే సరఫరా చేస్తున్నారన్నారు. 100% సరఫరా చేయాలని కోరారు. కార్యక్రమంలో కన్వీనర్ కొండప్ప, రేషన్ షాపుల డీలర్లు నరేంద్ర,గోపాల్,పలువురు పాల్గొన్నారు.



# కళ్యాణదుర్గం అభివృద్ధికి నిధులు కేటాయించండి

### ముఖ్యమంత్రికి విన్నవించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



**కళ్యాణదుర్గం నవంబర్ 22 మనంన్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలసి పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి కళ్యాణదుర్గం నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కోరారు. అందులో భైరవాని తిప్ప ప్రాజెక్ట్ కు నిధులు కేటాయించి త్వరతిగతిన పూర్తి చేయాలని కళ్యాణదుర్గంలో ఉమెన్స్ డిగ్రీ కళాశాల మరియు డైట్ కళాశాల మంజూరు చేయాలని జిల్లాకి అదనపు డీఎస్సీ టీచర్ పోస్టులు కేటాయించాలని కళ్యాణదుర్గంలో డ్రైనేజీ వ్యవస్థ మరియు రోడ్ల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కళ్యాణదుర్గం పట్టణంలో అదనపు వంద పడకల తో ఆసుపత్రి మంజూరు చేయాలని వెనుకబడిన కళ్యాణదుర్గం నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి కొరకైసీఎం చంద్రబాబుతో చర్చించి వినతిపత్రాలు అందజేయడం జరిగింది. సాను కూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రాష్ట్రంలోనే కళ్యాణదుర్గం నియోజకవర్గం ముందం జలో ఉన్నం దుకు సీఎం చంద్రబాబు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుని ప్రషంశించారు

# మునిసిపల్ చైర్మన్ బలరామిరెడ్డికి అభినందనల వెల్లువలు

**హిందూపురం నవంబర్ 22 (మనంన్యూస్) :** స్థానిక మున్సిపల్ చైర్మన్‌గా నియమితులైన బలరామిరెడ్డికి చౌళూరు మధుమతి రెడ్డి మరియు స్వర్గీయ చౌళూరు రామకృష్ణారెడ్డి మిత్ర బృందం శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లోకేష్ రెడ్డి ,ఎంపీపీ రత్నమ్మ, గంగాధరప్ప, ,మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రంగనాథ్,సర్పంచ్ నంజప్ప,మాజీ సర్పంచ్ రాజు , ఎంపిటిసి కృష్ణవేణి,నాగరాజు,బాబు రెడ్డి,గోపాల్ రెడ్డి ,నారాయణరెడ్డి,మజీద్, సోమశేఖర్ రెడ్డి, మలగూర్ సుధాకర్,అనిల్, తిమ్మారెడ్డి చంద్ర ఎల్ఆర్,గంగాధర్,ప్రకాష్,జెసిబి కృష్ణప్ప,సాయి, మరియూ వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# వినికిడి సమస్య ఉన్నవారి కోసం మెగా వైద్య శిబిరం

### ఉచితంగా వినికిడి యంత్రాలు పంపిణి

**ధర్మవరం నవంబర్ 22 మనంన్యూస్ :** ధర్మవరం నియోజక వర్గంకు చెందిన వినికిడి సమస్యలున్న వారి కోసం ఈ నెల 25న మెఘా వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయం సిబ్బంది తెలిపారు. మంత్రి చొరవతో సంస్కృతి సేవ సమితి, దీన్ దయాల్ శ్రవణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం జరుగుతుందన్నారు. వినికిడి సమస్య లేని నియోజకవర్గంగా చేయడం కోసంవినికిడి సమస్యలు ఉన్న వారికి ఈ ఉచిత మెగా వైద్య శిబిరం ఉపయోగ పడగలదన్నారు. సంస్కృతి సేవా సమితి దీన్ దయాల్ శ్రవణ ఫౌండేషన్ వారు సోమవారం పోతుకుంట రోడ్డులోని నూతన ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత వినికిడి పరీక్షలు నిర్వహించి, అర్హులైన వారికి వినికిడి యంత్రాలు అందజేస్తారన్నారు. వినికిడి పరీక్షలకు,వినికిడి మిషన్లు కోసం ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వినికిడి సమస్యతో బాధపడుతున్న ధర్మవరం నియోజక వర్గంకు చెందిన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మంత్రి కార్యాలయ సిబ్బంది కోరారు. మరిన్ని వివరాలకు సంబంధిత ఏ.ఎన్.ఎం, ఆశా కార్యకర్తలను సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

# సహజ వాయువు పైప్ లైన్ ధ్వంసం చేస్తే చర్యలు

**అనంతపురం, నవంబర్ 22 మనంన్యూస్ :** హిందూపూర్ హౌసింగ్ బోర్డ్ కాలనీకి సమీపంలో, సాయిబాబా మందిరం వెనుక వైపు, ఏజి అండ్ పి ప్రథమ్ సంస్థ ద్వారా వేయబడిన సహజ వాయువు పైపైన్ ఇటీవల డ్రైనేజీ పైప్లైన్ ను అమర్చడానికి ప్రయత్నిస్తున్న ఇంటి యజమాని నిర్వహించిన తవ్వకాల కారణంగా పాడు చేయబడింది. ప్రస్తుత చట్టాల ప్రకారం, ఐపీసీ సెక్షన్ 285 336 కింద ఈ తరహా అనధికార నష్టాలకు 3 సంవత్సరాల జైలు శిక్ష, 25 కోట్ల వరకు జరిమానా విధించబడుతుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. హిందూపూర్ మునిసిపాలిటీ, శ్రీ సత్యసాయి జిల్లా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ అధీకృత సంస్థ అయిన ఏజి అండ్ పి ప్రథమ్ సంస్థ 32 ఎం ఎం డెన్సిటీ పాలిథిలిన్ సహజ వాయువు పైప్లైన్ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయబడ్డాయి. పైప్లైన్లో జరిగిన నష్టాన్ని కంపెనీ త్వరగా పునరుద్ధరించింది. ఈ ప్రాంతంలో గ్యాస్ సరఫరాను వీలైనంత త్వరగా పునరుద్ధరించేలా చూసింది. ప్రభుత్వ చట్టం ప్రకారం, తృతీయ పక్షం తవ్వకం పనులను ప్రారంభించాలనుకుంటే, వారు డయల్ బిఫోర్ యు డిగ్ కాంటాక్ట్ నంబర్ 1800 2022 999 ద్వారా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లేదా సిటీ మున్సిపల్ అధికారులకు తెలియజేయాలని కోరారు.

# 25న రాళ్లపల్లి మోరుబాగులు చేపల చెరువులు బహిరంగ వేలం పాట

### - ఇఓఆర్డి నాగరాజు నాయక్

**గుడిబండ, నవంబర్ 22, మనంన్యూస్:** ఇదే నెల 25న గుడిబండ మండలంలోని రాళ్లపల్లి, మొరుబాగులు చేపల చెరువులను బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ఇఓఆర్డి నాగరాజు నాయక్, గ్రామ కార్యదర్శులు పరిపూర్ణనందాచారి,రాజన్నలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సర్పంచులు లక్ష్మీనారాయణ, తిప్పేస్వామిల ఆధ్వర్యంలో బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వేలం పాటలో పాల్గొనేవారు మొరుబాగులు చెరువుకు రూ 20వేలు, రాళ్లపల్లి చెరువుకు రూ 10వేలు నగదు డిపాజిట్ కట్టి వేలం పాటలో పాల్గొనాలన్నారు. వేలం పాటలో పాల్గొనేవారు పంచాయతీలకు ఎలాంటి బకాయిలు ఉండరాధన్నారు. వేల పాటదక్కించుకున్నవారుఅదేరోజుమొత్తంనగదు కట్టాల్సి ఉంటుందని వారు తెలిపారు. పంచాయతీ నిబంధనలు మేరకు వేలం పాట నిర్వహిస్తామన్నారు.



# 24న నీలకంఠాపురం దేవస్థానములులో మహా చండి యాగం

**మడకశిర, నవంబర్ 22,మనంన్యూస్:** ఇదే నెల 24 న ఆదివారం మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి స్వగ్రామమైన నీలకంఠాపురం దేవస్థానములులో మహా చండి యాగం నిర్వహించనున్నట్లు దేవస్థానములు కమిటీ సేవాట్రస్టు నిర్వాహకులు తెలిపారు. నీలకంఠాపురం స్వర్గీయ శ్రీరామరెడ్డి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 8గంటలకు నిర్వహించే యాగంనకు భక్తులు, యావన్మందిప్రజలు హాజరై మహా చండి యాగంను జయప్రదం చేయాల్సిందిగా వారు కోరారు. కార్తీక మాసం సందర్భంగా ఆఖరి ఆదివారం ఈ మహా యాగం చేపట్టడం విశేషం.



## టిడిపి నాయకుల దాడులను అరికట్టండి

– ఎస్పీకి ఫిర్యాదు చేసిన మాజీ ఎమ్మెల్యే




**పుట్టపర్తి నవంబర్ 22 మనంన్యూస్ :** పుట్టపర్తి నియోజకవర్గంలో టిడిపి నాయకులు, వైసిపి నాయకుల పై దాడులు నిర్వహిస్తున్నారని వాటికి అడ్డుకట్ట వేయాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీకి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి శుక్రవారం ఫిర్యాదు చేశారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆమెకు వినతిపత్రం అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి వైఎస్ఆర్సిపి నాయకులుపై దాడులు కొనసాగుతున్నాయని, పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్తచెరువు , మండలంలో అలాంటి అత్యధికంగా నమోదయాయని మహిళలని కూడా చూడకుండా వారిపై దాడులు నిర్వహిస్తున్నారని, వీటికి తోడు నల్లమాడ ,ఓడిసి మండలాల్లో రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని, ఇటీవల కొత్తచెరువు మండలంలో వైసిపి నాయకులపై తెలుగుదేశం నాయకులు దాడులకు దిగుతున్నారని, ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి స్పందించిన ఎస్పీ వెంటనే విచారణ చేపట్టి అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తో పాటు పలువురు వైసిపి నాయకులు వెళ్లారు.

## బస్సుకింద పడి విద్యార్థి మృతి



**పెనుకొండ నవంబర్ 22 మనంన్యూస్ :** పెనుకొండ మండల పరిధిలోని ఇస్లాపురం గ్రామానికి చెందిన అఖిల్ (13) అనే విద్యార్థి శుక్రవారం మృతి చెందాడు. ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల మేరకు మృతుడు ఇస్లాపురం గ్రామం నుండి పెనుకొండకు సైకిల్ పై శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ పాఠశాలకు వెళ్తున్నాడు. ఆ సమయంలో ఇస్లాపురం నాగప్ప కట్టపై ఘనగిరి పాఠశాలకు చెందిన ప్రవేట్ బస్సు వెళుంది అదే సమయంలో మరో బస్సు ఎదురుగా రావడంతో ఘనగిరి స్కూల్ బస్సు డ్రైవర్ బస్సును రివర్స్ చేస్తుండగా విద్యార్థి అఖిల్ అదే సమయంలో అక్కడ సైకిల్ లో వెళుతుండగా బస్సు వెనుక వైపు నుండి ఢీకొనడంతో చక్రాల కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. విద్యార్థి తల్లి రాధ, తండ్రి నాగరాజు లకు ఒక్కగానొక్క కొడుకు కావడంతో శోకసముద్రంలో మునిగిపోయారు. మృతుడిని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైపి రమేష్‌కు అభినందనలు వెల్లువ

టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో సన్మానం

**కళ్యాణదుర్గం నవంబర్ 22 మనంన్యూస్ :** ఇందులో భాగంగా పట్టణం లో స్టానిక ప్రజా వేదిక వద్ద టిడిపి నాయకులు పాటు శెట్టూరు మండలం నాయకుల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు కన్వీనర్ టీఆర్ తిప్పేస్వామి శర్మస్ వలి మాజీ కన్వీనర్ గురుప్రసాద్ రామరాజు బీసీ సెల్ అధ్యక్షులు నగేష్ ఎంపిటిసి లింగన్న సిద్ధారెడ్డి హనుమంత రెడ్డి లు కలిసి రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియ మించిన సందర్భంగా ఆయనకు అభినందనలు తెలియజేశారు ముందుగా పూలహారాలు సత్కరిం చారు. ఈ సందర్బంగా వారు మాట్లాడారు రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పదవి మన నియోజకవర్గానికి రావడం సంతోష కరమన్నారు అంతే కాకుండా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీకి ఎన్నో సేవలందించారు వీటిని గుర్తించిన డైరెక్టర్ పదవి వచ్చేలా చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు వీరితో పాటు వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అనంతపురం నగరాభివృద్ధికి నిధులివ్వండి

సీఎం చంద్రబాబుకు అనంత ఎమ్మెల్యే దగ్గుపాటి వినతి – మరువవంక, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, డంపింగ్ యార్డు సమస్యలపై వినతిపత్రం

**అనంతపురం. నవంబర్ 22 మనంన్యూస్ ప్రతినిధి :** అనంతపురం నగరంలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు నిధులివ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కోరారు.గురువారం రాత్రి ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిశారు. నగరంలోని సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా అనంతపురం నగరంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని, దీనితో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కనుక కేంద్ర ప్రభుత్వ సాయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి నిధులివ్వాలని కోరారు. అలాగే నడిమి వంక, మరువ వంక ప్రాంతాల్లో భారీ వర్షాలు వచ్చినప్పుడు కాలనీలు నీట మునుగుతున్న పరిస్థితిని సీఎం కు వివరించారు. కాల్వలకు ప్రొటెక్షన్ వాల్ నిర్మించాల్సి ఉందన్నారు. ఇందుకోసం రు.86కోట్లతోఅంచనాలుసిద్ధం చేసినట్టు చెప్పారు. మరోవైపు డంపిగ్ యార్డ్‌లో చెత్త ఎక్కువై చుట్టు పక్కల కాలనీల ప్రజలు, జాతీయ రహదారి మీదుగా వెళ్లే వారు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గుత్తి రోడ్డులో ఉన్న డంపింగ్ యార్డును మరో ప్రాంతానికి తరలించేందుకు స్థలం కేటాయించడంతో పాటు నిధులివ్వాలన్నారు. ఈ సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి.. ప్రాధాన్యత వారిగా నిధులు కేటాయించేలా చూస్తామని హామీ ఇచ్చారు. అనంతపురం రాజకీయాల పై కూడా సీఎం చంద్రబాబు ఎమ్మెల్యే దగ్గుపాటిని ఆరా తీశారు. పార్టీ సభ్యత్వ నమోదు, ఇతర అంశాలపై చర్చించారు. అనంతపురం అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కచ్చితంగా నిధులు కేటాయిస్తారని ఎమ్మెల్యే దగ్గుపాటి ధీమా వ్యక్తం చేశారు.



## తెదేపా సభ్యత్వం చేసుకున్న వారి కుటుంబానికి అదో ఓ వరం



ఎద్దులపల్లిలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**పామిడి నవంబర్ 22 మనంన్యూస్ :** స్థానిక మండల పరిధిలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో ఏద్దులపల్లి గ్రామంలో సభ్యత్వలా నమోదు కార్యక్రమం .ఆయన మాట్లాడుతూ ఏదైనా ప్రమాదం జరిగితే 5 లక్షల బీమా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకుంటే వారి కుటుంబానికి ఓ వరంల దోహదపడుతుందని, ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రమాద బీమా జరిగితే ఐదు లక్షలు రూపాయల బీమా వర్తింపు చేస్తుందంటూ ఆయన అన్నారు.అలాగే ఎద్దులపల్లి టీడీపీ నాయకుడు గీతా హొటల్ వెంకట్రామీ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని దగ్గరుండి చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మనం ఎన్నో డబ్బులు అనవసరంగా ఖర్చు చేస్తుంటామని, 100 రూపాయలు పెట్టి సభ్యత్వం తీసుకుంటే ఎంతో ఉపయోగముం దన్నారు. ఏ సమయంలో ఎలాంటి ప్రమాదం ఎలా సంభవిస్తుందో తెలియదు అని అలాంటి తరుణంలో మనమందరం తెలుగుదేశం పార్టీ సభ్యత్వం చెల్లించి పేరు నమోదు చేసుకున్నట్లయితే అలాంటి వారికి అనివార్య కారణాలవల్ల ప్రమాదం సంభవించి మరణిస్తే తెలుగుదేశం పార్టీ ఐదు లక్షల రూపాయలు బీమాను వారి కుటుంబ సభ్యులకు అందిస్తుంద న్నారు. ఓటు హక్కు కలిగిన మహిళలుగాని పురుషులు గాని ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు చేయాలని న్యాయవాదుల నిరసన

**పెనుకొండ నవంబర్ 22 మనం న్యూస్ :** పెనుకొండలోని న్యాయవాదుల సంఘం శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వము ఇటీవల మంత్రి మండలిలో తీర్మానం చేసినటువంటి కర్నూల్ లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని తీర్మానించారు. కానీగతప్రభుత్వ అనుభవాలు రాష్ట్ర పరిస్థితిని బట్టి, శ్రీబాగ్ ఒప్పందం మేరకు రాయల సీమలో హైకోర్టు కాని , రాజదాని కాని ఉండాలనే పెద్ద మనసుల ఒప్పందం మేరకు, శ్రీకృష్ణ కమిటీ సిఫార్సు మేరకు అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలని వాటి మేరకు రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు జరగాలని, బెంచ్ మాత్రమే ఇస్తామనడం సమంజసం కాదని, అధికార వికేంద్రీకరణ వలన అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయనే ఉద్దేశ్యంతో రాష్ట్ర వైయస్సార్ సిపి లీగల్ సెల్ జాయింట్ సెక్రటరీ నాగరాజు ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణం నుంచి అంబేద్కర్ కూడలి వరకు నిరసన ర్యాలీ చేస్తూ రోడ్డుమీద నినాదాలు చేశారు. రాయలసీమ కర్నూల్‌లో హైకోర్టు ఏర్పాటు చేయాలని, లేనిచో రాయలసీమకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కావున రాష్ట్ర ప్రభుత్వము పునరాలోచించాలని కోరుతూ నినాదాలు చేశారు, ఎంతో మంది హైకోర్టు రాయలసీమలో ఏర్పాటు చేయాలని తీర్మానం చేసిన వెనుక బడిన ప్రాంతం అభివృద్ధి చెందాలని హైకోర్టును కర్నూల్ లో కాదని అమ రావతిలో ఏర్పాటు చేయడం, మిగతా న్యాయ సంస్థలు తరలించడం సమంజసంగా లేదని, ఈ ప్రాంతము మరింత వెనుకబడే అవకాశం ఉందని కావున సీమలోనే హైకోర్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వాల్మీకి శ్రీనివాసులు, న్యాయవాదులు శివశర్మ, నాగిరెడ్డి, లక్ష్మీ నారాయణ,అశ్వత్‌నారాయణ,హరి,బాలాజీ,నాగార్జునతదితరులు పాల్గొన్నారు.




## జిల్లా రెవెన్యూ సర్వీసెస్ నూతన కమిటీ ఎన్నిక...

**గోరంట్ల నవంబర్ 22 మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ ఎపీజేఏసీ అసోసియేషన్ శ్రీ సత్య సాయి జిల్లా అసోసియేషన్ నూతన కమిటీని రెవెన్యూ సర్వీసెస్ చైర్మన్ మధు నాయక్, ప్రధాన కార్యదర్శులు మయుద్దీన్, దివాకర్ ఆర్టీసీ అసోసియేషన్ నాయకులు పద్మనాభరావు ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ సత్య సాయి జిల్లాలోని గ్రామ రెవెన్యూ సహాయకుల (వీఆర్ఏ )నూతన కమిటీని గోరంట్ల మండల తాసిల్దార్ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ సహాయకుల రాష్ట్ర అధ్యక్షులు గరికపాటి బ్రహ్మయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ జానీ భాష, జాయింట్ సెక్రటరీ రాఘవేంద్ర లింగుట్ల, వి.ఓబులేసు ఆధ్వర్యంలో రెగ్యులట్ వీఆర్వోలతో పాటు రిక్రూట్‌మెంట్ వి ఆర్‌ఏ యస్‌ని కూడా కలుపుకొని ఎన్నికలు నిర్వహించారు.శ్రీ సత్య సాయి జిల్లా నూతన కమిటీలో జిల్లా అధ్యక్షులుగా ఏ.గంగా ధర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా వినోద్ కుమార్, జిల్లా సహా అధ్యక్షులుగా కాంత రాజు,జిల్లా ఉప అధ్యక్షులు సుబ్రమణ్యం, ఆంజ నేయులు, మారుతి ప్రసాద్, కేశవ ప్రసాద్, నరసింహులు,జిల్లా ట్రెజరర్గా సుదర్శన్ రెడ్డి,జిల్లా జాయింట్ సెక్రటరీ అశ్విని, రెడ్డెప్ప, మణి పద్మ, రమణ , చంద్ర శేఖర్, కార్యవర్గ సభ్యులుగా మల్లికాజుర్జున రెడ్డీ .బ్రహ్మానంద రెడ్డి, చిన్ననాగప్ప,అంజినేయులు, ప్రభావతి, పోతులయ్య,బాబు,పాపయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికైన ప్రతి ఒక్కరికీ మరియు వారి రాష్ట్ర నాయ కత్వానికి అంధ్ర ప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకులసంఘంఅంధ్రప్రదేశ్‌రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఎపీజేఏసీ– అమరావతి సంఘాల పక్షాన అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.



# వైయస్ జగన్‌పై అసభ్యకర పోస్టులు చర్యలు తీసుకోండి

మొదటిపేజీ తరువాయి...

అనంత వెంకటరామిరెడ్డి వివరించారు. సదరు ట్వీట్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం మీడియాతో అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ జగన్‌పై చేసిన మార్ఫింగ్ పోస్టులు తమమనోభావాలు గాయపరిచేలా ఉన్నాయన్నారు. ప్రస్తుతం మంత్రులుగా ఉన్న లోకేష్, అచ్చెన్నాయుడు, అనిత, స్పీకర్ అయ్యన్నపాత్రుడుపై ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. కేసు రిజిస్టర్ చేసి చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. నారా లోకేష్ ఆఫీస్‌లోనే ఈ పోస్టింగ్స్‌లు తయారు చేసినట్లు అనుమానం వ్యక్తం చేశారు. ఎవరైనా సోషల్ మీడియాలో మార్ఫింగ్ చేసిన పోస్టులు చేస్తే చర్యలు తీసుకుంటామని చంద్రబాబు చెబుతున్నారని, కానీ అవి మాటలకే పరిమితం అవుతున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కాకుండా లోకేష్ రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని విమర్శించారు. అందరికీ సమానంగా చట్టం అమలు అయ్యేలా చూడాలని కోరారు. తాము చేసిన ఫిర్యాదును రిజిస్టర్ చేయకపోతే చట్టపరంగా ముందుకెళ్తామని, ప్రైవేట్ కేసులకూ వెనుకాడేది లేదని అన్నారు. న్యాయపరంగా ఎంతవరకైనా వెళ్తామని స్పష్టం చేశారు. అనంతపురం మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ వైఎస్ జగన్‌పై అవమానకర రీతిలో పోస్టింగ్స్ పెడుతున్నారని, వీటిని అరికట్టాలన్నారు. ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దోషులను శిక్షించాలన్నారు. ఏపీ సోషల్ మీడియా ఖాతాల్లోంచి అసభ్యకర పోస్టింగ్స్ చేశారో ఆ వివరాలను సీఐకి అందజేసినట్లు తెలిపారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గిరిజమ్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు, సోషల్ మీడియా కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారని తెలిపారు. జగన్‌ను కించపరిచేలా ఐ టీడీపీ సోషల్ మీడియా ఖాతా నుంచి అసభ్య పోస్టింగ్స్ పెడుతున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. దీనిపై న్యాయపరంగా ముందుకెళ్తామన్నారు. వైసీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు ఉమాపతి మాట్లాడుతూ వైఎస్ జగన్‌పై పెట్టిన అసభ్య పోస్టింగ్స్‌పై సమగ్ర విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. కేసు రిజిస్టర్ చేయని పక్షంలో న్యాయపరంగా కోర్టును ఆశ్రయించి కేసు రిజిస్టర్ అయ్యేలా చూస్తామన్నారు.

# కోలాహలంగా ఆర్టీసీ కడప రీజినల్ చైర్మన్ పూల నాగరాజు ప్రమాణ స్వీకారం

### హాజరైన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్యేలు




**అనంతపురం, నవంబర్ 22 మనంన్యూస్ :** రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ కడప రీజినల్ చైర్మన్‌గా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పూల నాగరాజు శుక్రవారం స్థానిక అనంతపురం ఆర్టీసీ డిపోలోని ఆయన చాంబర్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుమంత్ ఆర్ ఆంథోని, మాజీ ఎమ్మెల్యేలు జితేందర్ గౌడ్, ఈరన్న తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బాధ్యతలు తీసుకున్న పూల నాగరాజు మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వ సహకారంతో ఆర్టీసీ సంస్థ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. రీజినల్ పరిధిలోని ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు, డ్రైవర్లు, కండక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానని పూల నాగరాజు పేర్కొన్నారు. సోషల్ ఇంజనీరింగ్ తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని.. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగం కల్పించడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. తెలుగుదేశం పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి సరైన సమయంలో సముచిత స్థానం లభిస్తుందని పూల నాగరాజు పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో మడకశిర, గుంతకల్లు మాజీ ఎమ్మెల్యేలు ఈరన్న, జితేందర్ గౌడ్, టీడీపీ నాయకులు ఉన్నం మారుతీ చౌదరి, మాజీ మేయర్ మదమంచి స్వరూప, మాజీ జెడ్పీటీసీలు గాండ్ల విశాలాక్షి, మేకల వేణుగోపాల్, మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ మురళీ, వడ్డే సిమెంట్ పోలన్న, జెరిపిటి కృష్ణమూర్తి తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.









# వ్యూహం సినిమా నిర్మించింది అమిగోస్ సంస్థనే

- కూటమి ప్రభుత్వంలోనూ వారిదే హవా – బాధిత గుత్తేదారు చంద్ర ఆరోపణ
- వైకాపా తరపున పిఠాపురం, మడకశిర తదితర చోట్ల ఓటర్లకు డబ్బు పంపిణీ
- అమిగోస్ సంస్థ నిర్వాహకులపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయడం లేదు

**అనంతపురం,నవంబర్ 22 మనంన్యూస్ :** అనంతపురం జిల్లాలో అమిగో సంస్థ అధికారికంగా 150 కోట్లు ప్రభుత్వానికి బకాయి పడింది.. అనధికారికంగా దాదాపు 1000 కోట్ల రూపాయలు దండుకొని వైకాపా తరపున గత ఎన్నికల్లో సింగనమల, కళ్యాణదుర్గం, మడకశిర, పవన్ కళ్యాణ్ ప్రాతినిద్యం వహిస్తున్న పిఠాపురం లో విచ్చలవిడిగా ఓటర్లకు డబ్బులు పంపిణీ చేసిందని క్వారీ గుత్తేదారు చంద్రశేఖర్ రెడ్డి ఆరోపించారు. నగరంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వారిపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు కేసులు నమోదు చేయకపోవడం విచిత్రంగా ఉంది.. వారికే వత్తాసు పలుకుతూ మళ్లీ ఏఎంఆర్ పేరుతో అమిగోస్ కు సీనరీస్ కలెక్షన్ కాంట్రాక్టు ఇవ్వడం రాష్ట్రవ్యాప్తంగా క్వారీ కాంట్రాక్టర్లలో చర్చనీయాంశంగా మారిందని కాంట్రాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి వాపోయారు.ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా "వ్యూహం" సినిమాను నిర్మించింది అమిగోస్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి నే అని ఆయన ఆరోపించారు. అందుకు సంబంధించిన ఆధారాలను ఆయన మీడియా ముందు ఉంచారు. మైనింగ్ విజిలెన్స్ డిపార్ట్మెంట్లో కీలక బాధ్యతలు నిర్వహించే విజయలక్ష్మిని విజయనగరంకు బదిలీ చేయడంతో అక్కడ అక్రమ వసుళ్ళకు తెర లేపిందన్నారు. అమిగోస్ సంస్థ చెప్పిందే వేదవాక్కుగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో క్వారీ యజమానులను తీవ్రంగా వేధించడమే కాకుండా... సంస్థ మాట వినని వారిపై కోట్ల రూపాయలు అపరాధ రుసుం వేసిందని గుత్తేదారు చంద్ర ఆరోపించారు. అమిగోస్ సంస్థ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమీప బంధువులు నిర్వహిస్తున్నారని, విషయం తెలిసినా అధికారులు వారినే వెనుకేసుకుని వస్తూ.. ఆ సంస్థకే సీనరీస్ కాంటాక్ట్ కట్టబెట్టడం.. సాకుగా వారికి మార్చి నెల వరకు ఉందని సాకులు చెబుతున్నారనిగుత్తేదారు చంద్రశేఖర్ రెడ్డి వాపోయారు.



తాను ఎంతో కష్టపడి రాప్తాడు మండలం గొందిరెడ్డి పల్లి వద్ద ఎర్రమట్టి మైన్స్ కాంటాక్ట్ తెచ్చుకుంటే.. ఆఫీస్ కు పిలిపించుకొని తమకు మైన్స్ ఇవ్వాలని తుపాకీతో బెదిరించారని ఆయన ఆరోపించారు.వీరి ఆగడాలకు సంబంధించి ఎక్కడ ఫిర్యాదు చేయాలో అర్థం కావడం లేదని గుత్తేదారు ఆవేదన వ్యక్తం చేశారు. **కూటమి నాయకులను కలుస్తాం :** నాతో పాటు నష్టపోయిన క్వారీ యజమానులను కలిసి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న అమిగోస్ సంస్థపై చర్యలు తీసుకోవాలని కూటమి నాయకులను కోరనున్నట్లు చంద్రశేఖర్ రెడ్డి వివరించారు. వామపక్ష నాయకులతో కలిసి దశలవారీగా ఉద్యమానికి సిద్ధమైనట్లు ఆయన స్పష్టం చేశారు.

# ప్రభుత్వ ఆస్పత్రి వద్ద అన్నదాన కార్యక్రమం



**అనంతపురం, నవంబర్ 22, మనంన్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ 'పుట్టినిల్లు' ఆశ్రమం ఆధ్వర్యంలో అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేద ప్రజలకు ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్. ఎస్.నిర్మలమురళి అన్నదానం చేశారు. ట్రస్టు సభ్యులు మా తమ్ముడు తిరుపతి నాయుడు వారి సతీమణి శాంతి ప్రియ వారి కుమార్తె చిరంజీవి దియాన్సి ప్రథమ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద, వారి కుటుంబ సభ్యుల సహకారంతో అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేసామన్నారు. ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి మాట్లాడుతూ.. పేదలకు ఏదో ఒక రూపంలో సేవ చేయడం ద్వారా పుణ్యం వస్తుందన్నారు. సంపాదించిన సంపదలో కొంత ధనం అవసరంలో ఉన్న వారికి వినియోగించడం గొప్ప విషయం. ఇవాళ దాదాపు 200 మందికి అన్నదానం చేయడం ఎంతో సంతోషంగా ఉంది. ఆసుపత్రి వద్ద సుదూర ప్రాంతాల నుంచి వచ్చినటువంటి వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లల ఆకలి తీర్చటానికి ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు ప్రతి ఒక్కరుచేయాలనికోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు హరిప్రియ, జయలక్ష్మి, సందీప్, శశాంక్, జశ్విన్, గంగోత్రి, సుబ్రహ్మణ్యం, ఓబుళపతి రవికుమార్, నల్లప్ప, మణిదీప్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

**రాయదుర్గం నవంబర్ 22 మనంన్యూస్ :** పోలీసులు విద్యార్థి సంఘం నాయకుల అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు పేర్కొన్నారు. ఆదివారం తెల్లవారుజామున చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్తారన్న సమాచారం అందడంతో ఇంటి వద్ద ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగి శివ పట్టణ అధ్యక్షుడు వలి లను ఎస్ఐ బాలరాజు అదుపులోకి తీసుకున్నారు సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి సమస్యల పరిష్కరించాలంటూ చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహించడంతో ప్రభుత్వం ఓర్వలేకే అరెస్టులకి దారి తీసిందన్నారు.అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదని విద్యార్థి సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేస్తామని అన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ ఆర్థిక కమిటీ సభ్యుల ఎన్నికల్లో ఓటు హక్కువినియోగం

### – ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

**మడకశిర, నవంబర్ 22, మనంన్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ ఆర్థిక కమిటీ సభ్యుల ఎన్నికల్లో భాగంగా శుక్రవారం మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మూడు కమిటీల ఎన్నికకు ఆయన పోలింగ్ బూత్ కు వెళ్లి తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.



# బనానా రైలు ప్రారంభోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెల్పిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**గార్లదిన్నె నవంబర్ 22 మనంన్యూస్ :** బనానా రైలు ప్రారంభోత్సవం సందర్భంగా శింగనమల నియోజకవర్గ రైతులకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లా డుతూ శింగనమల నియోజకవర్గములో పుట్లూరు, యల్లనూరు, నార్పల, బుక్కరాయ సముద్రం మండలాలలోని 6477 ఎకరాల్లో రైతులు పండించిన 4.9 మెట్రిక్ టన్నుల అరటి విదేశాలకు ఎగుమతి అవ్వడం పట్ల నియోజక˘వర్గ రైతులకు అభినందనలు తెలిపారు. రైతులు ఎన్నో కష్టాలు ఓర్చి పండించి అరటి నియోజకవర్గ నుండి అత్యధికంగా ఎగుమతి అవుతున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గములోని అరటి ఉత్పత్తులు విదేశాలకు ఎగుమతి అయ్యేటట్లు రైతులకు రైలుసౌకర్యంకల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కి, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కి వ్యవసాయ మంత్రి కింజరపు అచ్చం నాయుడు కి, కృతజ్ఞతలు తెలిపారు. తాడిపత్రి నుండి ముంబైకు రైలు వెల్లుటకు పకడ్బందీగా సౌకర్యాలు కల్పించిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కి,జిల్లా కలెక్టర్,జిల్లా అధికారులు కు ఎమ్మెల్యే శ్రావణిశ్రీ ధన్యవాదాలు తెలిపారు.

# ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయండి

- ఉపాధి కూలీల పని దినాలను వంద నుంచి 150 రోజులకు పెంచండి
- అసెంబ్లీలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి
- పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర ప్రశ్నపై తీవ్రంగా స్పందించిన పవన్ కళ్యాణ్



**పుట్టపర్తి నవంబర్ 22 మనం న్యూస్ :** ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి కూలీలకు పని దినాలను వంద రోజుల నుండి 150 రోజులకు పెంచాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అసెంబ్లీ లో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శాసనసభలో శుక్రవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఉపాధి హామీ పథకంలో ఎదురవుతున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. సత్యసాయి జిల్లాలో దాదాపు పది మండలాలను కరువు మండలాలుగా గుర్తించారని అదేవిధంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఏడు మండలాలు రాష్ట్ర వ్యాప్తంగా 54 మండలాలు కరువు పీడిత మండలాలను ప్రభుత్వం గుర్తించిందని ఆ మండలాల్లో లోని కూలీలకు ఉపాధి లభించక ఆ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని గుర్తు చేశారు. కాబట్టి ప్రభుత్వం ఆ మండలాలను ప్రత్యేకంగా పరిగణించి వారికి అధిక పని దినాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు. అంతే కాకుండా వ్యవసాయంపై ఆధారపడిన ఈ ప్రాంత రైతులు పంటల పెట్టుబడి భరించలేక అప్పుల బారిన పడి ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితి ఉందన్నారు. చాలా మంది రైతులు పంటల సాగులో ఆర్థిక వ్యయంతో పంట పండించేందుకు ముందుకు రావడంలేదనిగుర్తు చేస్తూ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేస్తే అటు రైతులకు ఇటు కూలీలకు ఎంతో ఉపయోగ ఉంటుందని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఉపాధి హామీ పనులు చేసే సమయంలో కూలీలకు నీరు మజ్జిగతో పాటు చంటి బిడ్డల తల్లులకు, వారి పిల్లలకు నీడ ,ఆయాను ఏర్పాటు చేయాలని, మౌలిక సదుపాయాలు కల్పిస్తే ఎంతో ఉపయోగంగా ఉంటుందని అన్నారు. ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి గారి అడిగిన ప్రశ్నకు స్పందించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్రంగా స్పందించారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చాలా మంచి విషయాలను ప్రస్థావించారని పుట్టపర్తినియోజకవర్గఎమ్మెల్యేను సభలో ప్రశంసించారు. గ్రామీణ ప్రాంతంలో ఉపాధి కూలీలకు ఎంతో తోడ్పాటు అందించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే సింధూర రెడ్డి గారు చెప్పిన అంశాలను తప్పకుండా పరిగణలోకి తీసుకొని వాటి అమలుకు తప్పక కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఉపాధి హామీ చట్టం ప్రకారం కూలీలకు ఉపాధి పనులు చేపట్టే ప్రాంతంలో కావాల్సిన వసతులు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆ దిశగా ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటుందని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు.

# విద్యుత్ కొనుగోలులో జరిగిన అవినీతిలో మాజీ సీఎం జగన్‌ను అరెస్టు చేయాలి




**గుంతకల్లు నవంబర్ 22 మనంన్యూస్ :** ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ ఆదానిపై విద్యుత్ కొనుగోలులో జరిగిన అవినీతి దర్యాప్తులో అమెరికాలో న్యూయార్క్ జిల్లా కోర్టులో నమోదైన లంచం కేసులో ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి కి1,750 కోట్ల ముడుపులు అందినట్లు అమెరికా దర్యాప్తు సంస్థ వెల్లడించాయని వెంటనే మాజీ సీఎం జగన్ ను అరెస్టు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవర గుడి. జగదీష్ సిపిఐ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ సోలార్ విద్యుత్ ఒప్పందాలు కాంట్రాక్టర్లు దక్కించుకునేం దుకు ఐదు రాష్ట్రాలలో ప్రభుత్వ అధికారులకు ఆదాన్ని 2 వేల 200 కోట్ల రూపాయలు లంచాలు ఇచ్చారని, అమెరికా ప్రాసిక్యూటర్ కేసు పత్రాలలో పేర్కొన్నారు. 2 వేల 200 కోట్ల లంచాలలో ఆనాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డికే 1,750 కోట్లు చెల్లించినట్లు వెల్లడించారని పేర్కొన్నారు. విద్యుత్ కొనుగోలపై జరిగిన అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం కూడా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గోవిందు, పట్టణ కార్యదర్శి గోపీనాథ్, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, రామాంజనే యులు తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ము,ధూళితో అనారోగ్యం పాలవుతున్న స్థానికులు





**డి. హీరెహాల్ నవంబర్ 22 మనంన్యూస్ :** మండల కేంద్రంలో నిర్మిస్తోన్న నేషనల్ హైవే రోడ్డు పనుల పట్ల అజాగ్రత్తగా అధికారులు వ్యవహరిస్తున్నారని స్కూటిస్టులు, వాహనదారులు,స్థానికులు ఆరోపిస్తున్నారు. రోడ్డు నిర్మాణం పనులలో భాగంగా దుమ్ము ధూళి రాకుండా చూసి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడాల్సిన అధికారుల నిర్లక్ష్యంపై ప్రజలు మండిపడుతున్నారు. రోడ్డుపై నీళ్లు చెల్లకపోవడంతో దుమ్ము ధూళి అధికంగా గాల్లో కలుస్తోందంటున్నారు. ఇలానే కలుషితమైన గాలిని పీల్చి ప్రజలు అనారోగ్యం పాలయ్యే అవకాశాలుఉన్నాయి. కావునఇప్పటికైనా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించిపనులు చేపడుతున్న ఏరియాలలో దుమ్ము దూళి గాలిలో కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు, వాహనదారులు కోరుచున్నారు.

## సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదానం

**పెనుకొండ నవంబర్ 22 మనంన్యూస్ :** పెనుకొండ పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ కు వైద్య పరీక్షల కోసం వచ్చే గర్భిణీ స్త్రీలకు వారి సహాయకులకు మరియు రోగులకు సత్యసాయి సేవ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ఈశ్వరమ్మ మరియు చెన్నకేశవులు జ్ఞాపకార్థం ఫణీంద్ర కుమార్ కుటుంబ సభ్యులు సహకరించారు. కీర్తిశేషులు ఈశ్వరమ్మ చెన్నకేశవుల ఆత్మకు శాంతి కలగాలని అన్నదాన కార్యక్రమానికి సహకరించిన వారికి వారి కుటుంబ సభ్యులకు భగవాన్ సత్యసాయి బాబా ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని సత్యసాయి సేవా సమితి సభ్యులు తెలియజేశారు.



## విద్యార్థి ధీరజ్ ను అభినందించిన బెస్ట్ యూనివర్శిటీ యాజమాన్యం

**గోరంట్ల నవంబర్ 22 మనంన్యూస్ :** గోరంట్ల మండలం గౌను వారి పల్లి పంచాయతీ కమ్మలవాండ్లపల్లి సమీపంలో ఉన్న బెస్ట్ యూనివర్సిటీ యాజమాన్యం సోషియల్ మీడియా ద్వారా ధీరజ్ కోడింగ్ స్కిల్స్ గురించి తెలుసుకొని శుక్రవారం బెస్ట్ యూనివర్సిటీ ఫ్రెషర్స్ డే సందర్భంగా యూనివర్సిటీ విద్యార్థి ధీరజ్ ను పిలిపించుకొని ఆహ్వానించి అభినందనలు తెలియజేశారు. అభినందించిన వారిలో బెస్ట్ యూనివర్సిటీ రిజిస్టర్ జయప్రకాష్, యూనివర్సిటీ విసీ యూనివర్సిటీ యాజమాన్యం ధీరజ్ ను అభినందించారు. ఈ సందర్భంగా కాలేజీ యాజమాన్యం ధీరజ్ కు మెమొంటేను అందజేశారు.



## ప్రొహిబిషన్ ,ఎక్సైజ్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ కమిషనర్



**రాయదుర్గం నవంబర్ 22 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక ఎక్సైజ్ స్టేషన్‌ను శుక్రవారం నాగమద్దయ్య (కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్), మునిస్వామి, ( అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్%ు% ఎక్సైజ్ అనంతపురం )వారు సాధారణ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని వివిధ రికార్డులలోని కేసులు నమోదు అయిన వాటి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి రికార్డు నిర్వహణ పై పలు సూచనలను సూచించారు. ఈ మేరకు రాయదుర్గం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో బెల్ట్ షాపులు,కర్ణాటక అక్రమ మద్యం(ఎన్ డి పి ఎల్), నాటు సారా (ఐ డి లిక్కర్ ), గంజా(ఎన్ డి పి యస్ )లపై ప్రత్యేకంగా నిఘా ఉంచి విధులలో భాగంగా విస్తృతంగా దాడులు నిర్వహించి అరికట్టాలని ఆదేశాలు జారీ చేసారు. అలాగే పాత ముద్దాయిలను, అనుమానితులను, తహసీల్దార్ ముందు హాజరు పరిచి బైండోవర్ చేయాలని ఆదేశాలు జారీ చేసినట్టు రాయదుర్గం ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డి. సోమశేఖర్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ సబ్ ఇన్స్పెక్టర్ కె. పవన్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ హాస్టల్‌ను ప్రారంభించండి

– కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిమ్మారెడ్డి



**గుంతకల్లు నవంబర్ 22 మనంన్యూస్ :** ఉర్దూ హాస్టల్‌ను ప్రారంభించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముసలి రెడ్డి తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పాత బస్టాండ్ నుండి మున్సిపాలిటీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టి అనంతరం మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా తిమ్మారెడ్డి మాట్లాడుతూ...గుంతకల్లు పట్టణంలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఉర్దూ మీడియం హాస్టల్ పట్టణంలో టిడిపి ప్రభుత్వంలో నిర్మాణం జరిగింది. అయితే వరకు హాస్టల్ సిబ్బంది కొరకు సుమారు తొమ్మిది సంవత్సరముల నుండి నియమించలేదు ఈ మైనార్టీ కాలేజ్ స్థలంను కొంతమంది వ్యక్తులు కబ్జా చేయడానికి పాల్పడుతున్నారని అన్నారు. అదే స్థలంలో మైనార్టీ ట్రస్ట్ కొనడం జరిగినది ఈ కాలేజీ ఆవరణంలో పిచ్చి మొక్కలు పెరిగి మద్యం పానం సేవిస్తూ అసాంఘిక కార్యక్రమాలు అక్కడ జరుగుతున్నాయని అన్నారు. దయచేసి అధికారులు ఈ ఉర్దూ కాలేజీకి మైనార్టీ విద్య అభివృద్ధి కి సిబ్బంది కొరకు నిధులు కేటాయించాలని కోరారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి నిధులు కేటాయించి గుర్తు కాలేజీ ని అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. లేనిచో ఈ ఉద్యమ కార్యక్రమాలు కొనసాగిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫిరోజ్ ఖాన్ ,గురుఫరోష్ జిలాన్, ఖాదర్ వలీ ,తాహెర్, రామ్ రెడ్డి, మోహన్, కుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

**గోరంట్ల నవంబర్ 22 మనంన్యూస్ :** శ్రీ సత్య సాయి బాబా 99వ జయంతి సందర్బంగా గోరంట్ల పట్టణంలోని గ్రంథాలయంలో దాతల సహాయంతో గ్రంథాలయ కమిటీ సభ్యులు 99 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు గ్రంథాలయ అధికారి రమేష్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సిఐ బోయ శేఖర్, జిఎం సురేష్ హాజరై వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస గుప్తా, అన్న పూర్ణ అది నారాయణ, జగదీష్ టీచర్, రమేష్ గుప్తా, కృష్ణ రెడ్డి , రాఘవేంద్ర రెడ్డి ఎలెక్ట్రికల్ చంద్ర, సోమూసేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## గేదెను బతికించిన పశువైద్యాధికారులు



**గార్లదిన్నె నవంబర్ 22 మనంన్యూస్ :** మండలం పరిధిలోని పెనకచర్ల గ్రామానికి చెందిన పురుషోత్తమ రెడ్డి అనే పాడి రైతు యొక్క గేదె ఈరోజు ఉదయం ఐదు గంటల నుండి ఈనలేక నొప్పులతో బాధపడుతూ ఉంది. ఈ విషయం గార్లదిన్నె పశు వైద్యాధికారి డాక్టర్ రమేష్ కి తెలియజేయగా, డాక్టర్ రమేష్ సెలవులో ఉండడం వలన వెంటనే దీనిని డాక్టర్ పద్మనాభం సహాయ సంచాలకులు సింగనమల వారికి రిఫరల్ చేయడం జరిగినది. వెంటనే డాక్టర్ పద్మనాభం గేదెను పరీక్షించగా, ఈనే సమయములో దూడ యొక్క కదలికల వలన గర్భాశయము 108 డిగ్రీల పైన మెలిక తిరగడం వలన ఈనలేకపోతుందని నిర్ధారించి, గేదె ను, నవీకరించిన చాఫర్స్ పద్దతి ద్వారా, పొర్లించి, గర్భాశయం మెలికను తొలగించి, అప్పటికే లోపల చనిపోయిన దూడను బయటకి తీయడం జరిగినది. గేదెకు కావలసిన ఫ్లూయిడ్స్ యాంటిబయాటిక్స్ అనాలజీ సిక్స్ ఇవ్వడమైనది. గర్భాశయం మెలిక వలన ఎంతో నొప్పికి గురై బాధపడుతున్న గేదె, ఒక్కసారిగా నొప్పి నుండి విముక్తి చెంది, ఎంతో సంతోషంగా లేచి చనిపోయిన తన దూడను నాకుతూ కనిపించింది. ఈ కార్యక్రమంలో అనంతపురం అంబులెన్స్ పశు వైద్యాధికారి డాక్టర్ సునీత , ట్రైనింగ్ డాక్టర్ నేహా , అనిమల్ హస్బండరీ అసిస్టెంట్స్, వెంకటకృష్ణ, ప్రవీణ్, శివ, జమ్మన్న పాల్గొన్నారు.

## యథేచ్ఛగా ఇసుక తరలింపు...అడ్డుకున్న గ్రామస్తులు

### అధికారులకు ఫిర్యాదు



**పుట్టపర్తి నవంబర్ 22 మనంన్యూస్ :** పుట్టపర్తి మండల పరిధిలోని కొట్లపల్లి నిడిమామిడి పరిసర ప్రాంతాల్లో వంగ పేరు నది నుండి యథేఛగా ఇసుక తరలిస్తుండగా గ్రామస్తుల అడ్డుకొని అధికారులకు ఫిర్యాదు చేశారు. వంగ పేరు నది నుండి ప్రతిరోజు పదుల సంఖ్య లో ట్రాక్టర్ల ఇసుకను తరలిస్తున్నారని దానివలన నదీ పరివాహక ప్రాంతంలో ఉన్నబోర్లు బావులు ఎండిపోయే ప్రమాదం ఉందని వాటిని అడ్డుకోవాలని కొట్లపల్లి, గ్రామానికి చెందిన ఆదినారాయణ, రిటైర్డ్ ఉపాధ్యాయుడు బాబు సాబ్, మాజీ ఎంపీటీసీ నాగిరెడ్డి, శుక్రవారం పుట్టపర్తి తాసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామస్తులే కాక ఇతర గ్రామాల ట్రాక్టర్లు తో ఇసుకను తరలిస్తున్నారని ఇలా ఇసుకను తరలిస్తే రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతారని వారు తాసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన తాసిల్దార్ రెవెన్యూ అధికారులను గ్రామానికి పంపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించండి : ఎంపీడీవో లక్ష్మీనారాయణ

**బెలుగుప్ప నవంబర్ 22 మనంన్యూస్ :** విధులకు సక్రమంగా హాజరై ప్రజలకు అందుబాటులో ఉండి వారు సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని సచివాలయ సిబ్బందికి ఎంపిడిఓ లక్ష్మీనారాయణ సూచించారు మండల పరిధిలోని నరసాపురం ,గుండ్లపల్లి సచివాలయాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు అనంతరం రికార్డులను పరిశీలించి సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది అందరూ సమయపాలన పాటిస్తూ ప్రతిరోజు క్రమం తప్పకుండాసకాలంలోవిధులకు హాజరై ప్రజలు సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు సచివాలయ సిబ్బంది విధులకు గై హాజరైతే అలాంటి వారిపైచర్యలుతీసుకుంటామనిహెచ్చరించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీరాములు,సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# ఎంఎస్ఎంఈ సర్వే వేగవంతం చేయండి

### – జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, కలెక్టరేట్ నవంబర్ 22 మనంన్యూస్ :** ప్రభుత్వం పరిశ్రమల శాఖ ద్వారా జారీ చేసిన ఉత్తర్వుల మేరకు జిల్లాలో ఎంఎస్ ఎం ఈ సర్వే కు సహకరించి, ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు.శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో 52వ జిల్లా పరిశ్రమల ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతగా ఎం ఎస్ ఎం ఈ సర్వే –2024ను ఈ నెల 29 నుంచి తిరిగి ప్రారంభించటం జరుగుతుందన్నారు. అందువల్ల ఎంఎస్ఎంఈలు (పరిశ్రమలు, సేవరంగాలు, వ్యాపారసంస్థలు) ఉద్యమ్ రిజిస్ట్రేషన్ లోనమోదు కావాలి అని తెలిపారు. సర్వేలో భాగంగా క్షేత్ర స్థాయిలో, డివిజన్ స్థాయిలో పరిశ్రమల అధికారులు, ఎంపిడి లు, మండల ప్రత్యేక అధికా రులు , మున్సిపల్ కమిషనర్లు, కమర్షియల్ టాక్స్ అధికారులు, అన్నీ ట్రేడ్ అసోసియేషన్లు బాగస్వామ చేసి అవగాహన సమావేశాలు నిర్వహించలి అని అన్నారు. మొబైల్ యాప్ద్వారా గ్రామ, వార్డ్ సచివాలయం సిబ్బందితో వివరాలు నమోదు చేసేలా వారికి శిక్షణ ఇవ్వాలి అని ఆదేశించారు. జిల్లాలో 2020–23 మరియు 2023–27 ఇండస్ట్రియల్ పాలసీల నందు 9 యూనిట్లకు గాను రూ.40.58 లక్షల రూపాయలు సబ్సిడీ మంజూరుకు ఆమోదం తెలిపారు. అలాగే సింగల్ విండో పోర్టల్ లో పారిశ్రామిక వేత్తలు దరఖాస్తు చేసుకున్న అనుమతులను నిర్ణీత సమ యములో ఆమోదించవలసిందిగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు భూగర్భ జల శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలో స్టాండప్ ఇండియా పథకం యొక్క ప్రగతిని మెరుగుపరచాలని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజరు జిల్లా పరిశ్రమల అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజరు జిల్లాలో నూతన పరిశ్రమలు స్థాపిం చడానికి పారిశ్రామిక పార్కుల స్థాపన ఎంతో అవసరము ఉందని తెలియచేశారు. జిల్లాలోని ఉపాధి అవకాశాలు సృష్టించే తయారీ సేవారంగ పరిశ్రమలకు ప్రోత్సాహం కల్పించాలని పరిశ్రమల అధికారులను ఆదేశించారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామిక వేత్తలను అన్ని రకాలుగా ప్రోత్సాహించాలనిఆదేశిం చారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి జిఎం.శ్రీధర్, వ్యవసాయశాఖ జిల్లా అధికారి ఉమామహేశ్వరమ్మ, కమర్షియల్ టాక్సెస్ డిప్యూటీ కమిషనర్ మురళీ మోహన్, ఏపీఎస్పిడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, డిటిసి వీర్రాజు, ఏపీపీసీబీ ఈఈ ముని ప్రసాద్,ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ కేశవులు, ఏపీఐఐసీ జెడ్ఎం సోనీ, ఎల్డీఎం నర్సింగరావు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఏపీఎస్ఎఫ్సి బిఎంమహేష్, పరిశ్రమలశాఖఏడిరాజశేఖర్‌రెడ్డి,డిపిఓ కార్యాలయంఏవోనాగరాజు, జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి,డిటిడబ్ల్యుఓరామాంజ నేయులు, మైనారిటీవెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, ఫ్యాప్సీ ప్రతినిధి శేషాంజ నేయులు, ఫ్యాప్సియా ప్రతినిధి నాగరాజు, డిక్కీ ప్రతినిధి వెంకటేష్, సిక్కి ప్రతినిధి రాజ్ కుమార్, డిఐఏ రెప్రజెంటేటివ్ రాజశేఖర్, పాల్గొన్నారు.

# నేరాలు జరగ మునుపే ప్రజలకు అవగాహన కల్పించాలి



### జిల్లా ఎస్పీ పి.జగదీష్

**అనంతపురం,నవంబర్ 22 మనం న్యూస్ ప్రతినిధి :** నేరాలు జరిగాక ఎటూ చట్టపరమైన చర్యలు చేపడతామని... అదే ఏవైనా నేరాలు జరుగక మునుపే ప్రజలను అప్రమత్తం చేస్తూ వివిధ అంశాలపై అవగాహన చేయడం వల్ల ఎంతో ప్రయోజనం ఉంటుందని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పేర్కొన్నారు. మహిళలు, విద్యార్థులలో అవగాహన తీసుకురావడం ముఖ్యమన్నారు. గుడ్ టచ్,"బ్యాడ్ టచ్‌ల మధ్య తేడా తెలియజేయడం, అను మానాస్పద వ్యక్తులు, వారి వ్యవహారశైలిని గుర్తించడం స్వీయ రక్షణ, బాల్య వివాహాలు, తెలియని వయసులో ప్రేమ, ఆకర్షణ, సోషల్ మీడియాలో పరిచయాలు, ఆన్లైన్ వేధింపులు, ప్రేమ పేరుతో వలవేసి చేసే ఆర్థిక, శారీరక, మానసికంగా ఇబ్బందులు, మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, వరకట్నం మరియు చట్టాలపై కూడా విద్యార్థినులకు అవగాహన కల్పించాలన్నారు. మహిళలు, పిల్లలు నేరాలకు గురికాకుండా మనము ముందుగానే అవగాహన కల్పించడం వల్ల ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. గడచిన 24 గంటలలో హెల్మెట్/ సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపైమోటారువాహనాల చట్ట ప్రకారంగా 541కేసులునమోదు చేశారు. రూ. 1,73,835లు ఫైన్స్ వేసినట్లు వివరించారు. బహిరంగప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 104 కేసులు నమోదు చేశారు. వీటితో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహన చోదకులపై 13 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు మరియు అర్ధరాత్రి వేళల్లో అనుమానాస్పందంగా సంచరి స్తున్న అపరిచితులు 112 మందిని తనిఖీలు చేసి ఇద్దరిని పోలీసు స్టేషన్లకు తరలించారు.రాత్రి వేళ ఏటిఎం కేంద్రాల వద్ద భద్రతా చర్యలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా 157 ఏటిఎం సెంటర్లను తనిఖీ చేశారు.

# గవర్నర్ పర్యటన సందర్భంగా పకడ్బందీ భద్రత ఏర్పాట్లు

### – సమయస్ఫూర్తితో వ్యవహరించి వేడుకలు విజయవంతం చేయండి – అన్ని సెక్టర్ ఇంచార్జ్ పోలీసు అధికారులకు బ్రీఫింగ్ – జిల్లా ఎస్పీ వి.రత్న

**పుట్టపర్తి నవంబర్ 22 మనంన్యూస్ :** శ్రీ సత్యసాయిబాబా 99వ జయంతి వేడుకలలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో పాటు పలువురు ప్రముఖుల హాజరు కానుండగా జిల్లా ఎస్పీ శ్రీమతి వి. రత్న ఐపీఎస్ గారి ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. గవర్నర్ పర్యటన నిమిత్తం ఈరోజు పుట్టపర్తిలోని సాయి అరామంలో సత్యసాయి జిల్లాతో పాటు అనంతపురం, తిరుపతి ,చిత్తూరు జిల్లాల నుండి బందోబస్తుకు విచ్చేసిన డీఎస్పీ , సిఐ, ఎస్సైలు, పోలీస్ సిబ్బందికి కు బందోబస్తుపై ఎస్పీ , దిశా నిర్దేశం చేశారు. సెక్టర్ ఇంచార్జ్ అధికారులకు బ్రీఫింగ్ చేసి పలు సూచనలు, సలహాలు జాగ్రతల గురించి తెలియజేశారు. పోలీసులు అప్రమత్తంగా ఉండి , పకడ్బందీ భద్రతో విధులు నిర్వహించాలన్నారు. కేటాయించిన విధులలో పూర్తి బాధ్యతలతో విధులు నిర్వహించాలనీ ఆదేశించారు. గవర్నర్ బెంగుళూరు నుండి పుట్టపర్తికి రోడ్డు మార్గం ద్వారా రానున్నడంతో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు .ప్రధానంగా ట్రాఫిక్ పై దృష్టి పెట్టి ఎటువంటి సమస్య లు తలెత్తకుండా పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలను క్రమబద్ధీకరణ వరసలో ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పుట్టపర్తి టౌన్ లోని ప్రధానమైన ప్రాంతాలులో తగు బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు.బందోబస్తు విధులు నిర్వహించే పోలీసులు,





స్పెషల్ పార్టీ పోలీసు బృందాలు ,బాంబ్ స్క్వాడ్ బృందాలు, సెక్టర్ ఇంచార్జ్ అధికారులు , రూట్ బందోబస్తు ఆఫీసర్లు ఎప్పటికప్పుడు అప్ర మత్తంగా ఉంటూ ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. అంతేగాక దేశ విదేశాల నుండి ఎంతోమంది భక్తులు పాల్గొంటున్న సందర్భంగా చైన్ స్నాచింగ్ పిట్ ప్యాకెట్స్, జరగకుండా ప్రత్యేక పోలీస్ టీంను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. పోలీస్ సిబ్బంది సత్య సాయి సేవాదళ్ సభ్యులుతో కలిసి సమన్వయంతో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. వేడుకలు ముగిసిన అనంతరం గవర్నర్ వెళ్లే వరకు పోలీస్ అధికారులకు తమకుకేటాయించినపాయింట్లలోపూర్తిబాధ్యతలునిర్వహించాలని ఆదేశించారు. పోలీస్ సిబ్బంది సమయ స్ఫూర్తితో వ్యవహరించి ఈ వేడుకలను విజయ వంతం చేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటుఅడిషనల్ఎస్పీఆర్ల శ్రీనివాసులు, డీఎస్పీలు విజయకుమార్ శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు , ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఎస్ బిఎస్ఐ ప్రదీప్ కుమార్ , సిఐలు ఎస్సైలు, డీఎస్పీ లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. పటిష్ట భద్రతఏర్పాట్లు :బావజయంతివేడుకలతోపాటు గవర్నర్ పర్యటన సందర్భంగా డీఎస్పీలు 6, సిఐలు 23, ఎస్సైలు 48, ఏఎస్ఐలు/ హెడ్ కానిస్టేబుల్,171, పోలీసులు 300, మహిళా పోలీసులు 26, హెూంగార్డ్స్ 170,మంది అదేవిధంగా స్పెషల్ పార్టీ , ఏఆర్ బలగాలు ఏర్పాటు చేశారు..

# దేశ వాలి (నాటి)విత్తనాలపై అవగాహన కల్పిస్తున్న వాసన్ సమస్త ప్రోగ్రాం ఆఫీసర్ సుధాకర్



– నాటీ విత్తనాల వరి పంటను సందర్శించిన వివిధ గ్రామాల రైతులు

**ఆమడగూరు నవంబర్ 22 మనంన్యూస్** : మండల పరిధిలోని సానె వారిపల్లి గ్రామంలో నాటీ రకాల వరి పండించిన రైతు సుదర్శన్ రెడ్డి పొలములో ఐదు రకాల నాటి విత్త నాలను హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ వారి సహాకారంతోవాసన్ సమస్త ఆధ్వర్యం లో ఆదర్శ రైతు సంఘం ద్వారా నాటి విత్తనాలను ఉత్పత్తి చేసే కార్యక్రమం నిర్వహిస్తున్నామని వాసన్ సమస్త ప్రోగ్రాం ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.నాటి విత్తనాలు రైతుల పండించడం ద్వారా భూమి సారవంతంగానూ ప్రజలు ఆరోగ్యం గాను, ఉంటారని ఆయన పేర్కొన్నారు.మన పూర్వికులు గతంలో దేశి వాలివిత్తనాలు మిరప బెండ సజ్జ జొన్న అలసంద,పెసర, మినుము లాంటి విత్తనాలను పండించే వారని వాటి ద్వారా భూమిలో ఎక్కువ కాలం పంట ఉండడం వల్ల భూమి సారవంతంగానూ విత్తనాలకు వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగాను ఉంటుందన్నారు.వీటిని ఆహారంగా తీసుకోవడం వల్ల ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు అన్నారు.హైబ్రిడ్ విత్తనాల వల్ల వాటిలో వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండటం వల్ల విత్తనాలకు పురుగులు తెగులు ఎక్కువ ఆశించడం వల్ల ఎక్కువ రసాయన క్రిమిసంహారక మందులు వాడడం వల్ల భూమి విషపూరితమై ఆహారం కలుషితమై ప్రజలు ఆరోగ్యం దెబ్బతిని అనేక రకాల జబ్బులు దీర్ఘకాలిక వ్యాధులు బారిన పడుతున్నారని ఆయన అన్నారు.దేశవాళి విత్తనాలు ఉత్పత్తి చేయడం వల్ల భూమి సారవంతంతో పాటు ప్రజలు ఆరోగ్యం కూడా నిలకడగా ఉంటుందని వీటిని ఉత్పత్తి చేసే కార్యక్రమం రైతుల అలవర్చుకోవాలన్నారు.అదేవిధంగా సామ, కొర్ర, సజ్జ,జొన్న చిరుధాన్యాలను పండించి వాటి ని తినడం అలవాటు చేసుకోవాలన్నారు.సానె వారి పల్లిలో వరి పంట లో ఫీల్డ్ డే నిర్వహించి పండించి నటువంటి వరి పంటలో ఎకరానికి పంట కోత ప్రయోగము ద్వారా దాదాపుగా 55 బస్తాలు వచ్చాయని పంట కోత ప్రయోగం ద్వారా రైతులకు దిగుబడిని ప్రదర్శించారు. ఈ సందర్భంగా వరి పంటను సాగుచేసిన రైతు రెడ్డప్ప రెడ్డి మాట్లాడుతూ వరి పంటకు ఘనజీవామృతం దిబ్బ ఎరువు, ఆకు తొక్కడం,జీవామృతాలు తప్ప మరేమీ నేను నా పొలానికి వేయలేదని తెలియజేశారు ఎలాంటి రసాయన మందులు అవసరం లేకుండా పంట సాగు చేయవచ్చును అన్నారు. పక్కనే ఉన్న వరి వరి పంట ఎలాంటి క్రిమిసంహార మందులు వాడిన వరి పంట కు చాలా తేడా ఉందన్నారు.ఒకే ఒక నాటూ వేశానని నాటేటప్పుడు లైనింగ్ ద్వారా నాటినామని ఒక పిలకకు దాదాపు 50 పిలకలు దాకా గుమ్ము పగిలి పంట బాగా వచ్చిందని ఎన్నుకోలు ఎక్కువగా ఉందని రైతు ఆనందం వ్యక్తం చేశారు.మండల విస్తరణ అధికారిరమేశ్ నాయక్ మాట్లాడుతూ వాసన్ సంస్థ వారు నాటి విత్తనాల ఉత్పత్తి చేసే కార్యక్రమం మంచి ఉద్దేశం అని వీటి ద్వారా పంటలకు తెగుళ్ల పురుగులు ఎక్కువ ఆశించవని ఈ మంచి కార్యక్రమాన్ని రైతులు ఉపయోగించుకొని దేశి వాలివిత్తనాలను వాసన్ సంస్థ వారు నిర్వహిస్తున్నమంచి కార్యక్రమమని రైతులందరూ నాటి విత్తనాలనుఉత్పత్తి చేసే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన తెలిపారు.ప్రకృతి వ్యవసాయం గురించి ఖాదరవల్లి మాట్లాడుతూ నేలతల్లి రసాయన క్రిమిసంహారక మందులు వాడడం వల్ల భూమి సారం కోల్పోయి పంటల కు అనేక రకమైనటువంటి పురుగులు తెగుళ్లు రావడం వల్ల అనేక క్రిమిసంహారక మందులు ఇంకా ఎక్కువ వాడాల్సి వస్తుందని వాటి ద్వారా మానవాళికి ఆరోగ్య సమస్యలు అధికమవుతున్నాయని ఆయన పేర్కొన్నారు వీటి నుండి మనం బయటపడాలంటే సేంద్రియ ఎరువులే శరణ్యమని అవి ఒక్కటే భూసారాన్ని పెంచి మనుషుల ఆరోగ్యాన్ని నిలకడగా ఉంచుతాయని ప్రతి ఒక్కరూ సేంద్రియ ఎరువులైనటువంటి దిబ్బఎ రువులు ఘనజీవామృతం జీవామృతం ప్రకృతిలో లభించే వివిధ రకాల ఆకులతో కషాయాలు వాడడం వల్ల పంటలలో వచ్చేటువంటి అనేక రకాల తెగులను పురుగులను కంట్రోల్ చేసి పంటలను కాపాడుకోవచ్చునని ప్రతి 15 రోజు లకి ఒక సారి పంటలకు జీవామృతము నీమాస్త్రము లేదా వేప ద్రావణం పంచగవ్య లాంటి కషాయాలను వాడడం వల్ల భూమి సారవంతంగా ఉండడమే కాకుండా పంట పండిన వాటిని ప్రజలు ఆరోగ్యవంతముగా ఉంటారన్నారు.. ఈ కార్య క్రమములో వాసన్ సంస్థ ప్రోగ్రామ్ ఆఫీసర్ సుధాకర్. వ్యవసాయ విస్తరణ అధికారి రమేష్ నాయక్. పవన్,చంద్ర కళ, వాసన్ సంస్థ సీడ్ ప్రోగ్రాం ఆఫీసర్ లోకేశ్వరి. సాయి అమడగూ రు మండలం వాసన సంస్థ సిబ్బంది, ఆదర్శ రైతు సంఘ సభ్యులు, తదితర లు పాల్గొన్నారు.

# దర్గా ఉరుసుకు వచ్చిన భక్తులకు తలనొప్పిగా మారిన ట్రాఫిక్

సుమారు 3 గంటల పాటు ఒకటే రద్దీ తో వాహనదారులు - అంతరాయం కలగకుండా చూడాల్సిన అధికారులు ఎక్కడ? - భక్తులు, వాహనదారులు ఆగ్రహం

**బొమ్మనహాల్ నవంబర్ 22 మనం న్యూస్ :** కుల మతాలకు అతీతంగా జరుపుకునే దర్గా హెన్నూర్ వలి ఉరుషా ఉత్సవాలకు వచ్చిన భక్తులకు తలనొప్పిగా మారిన ట్రాఫిక్. మండల పరిధిలోని దర్గా హొన్నూరు గ్రామంలో వెలసిన ఎంతో ప్రసిద్ధిగాంచిన దర్గా ఉరుషా ఉత్సవాలలను ముగించుకుని తిరిగి వారి గమ్యాలకు చేరుకునే సమయంలో భక్తులకు, వాహనదారులకు, కాలి నడక, స్కూటిస్టులకు శుక్రవారం మధ్యాహ్నం సమయంలో సుమారు 3 గంటల పాటు ఒకే రద్దీతో కూడిన ట్రాఫిక్. ఈ నేపథ్యంలో వచ్చిన భక్తులకు తలనొప్పిగా మారి, ట్రాఫిక్ కు అంతరాయం కలగడంతో ఏమి చేయాలో దిక్కు తోచని





స్థితిలో ఎవరికి వారే ఇష్టారాజ్యంగా వాహనాలు దూరడంతో పూర్తిగా వాహనాలు ఎక్కడికక్కడ స్తంభించిపోయాయి. ఈ సందర్భంగా దూర ప్రాంతాల, ఇతర రాష్ట్రాల, చుట్టుపక్కల గ్రామాల నుండివచ్చినభక్తులుచాలాఇబ్బందులు ఎదుర్కొన్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం కలగకుండా చూడాల్సిన పోలీస్అధికారులు,దర్గాఆవరణంలో చెత్తాచెదారం, పారవేసిన అన్నం ను ఎప్పటికప్పుడు పారద్రోలేదిశగాపనిచేయకుండానిర్లక్ష్యంవహించిన పంచాయితీ సిబ్బంది పై వచ్చిన భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆ సమయంలో ఎక్కడ కనిపిం చలేదంటూ పలువురిలో చర్చా నియాంసంగా మారింది.

# కార్తీక దీపోత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున తరలిరండి

– బూడిదగడ్డపల్లి బాబా సేవా సమితి ఆలయ కమిటీ సభ్యులు



**గోరంట్ల నవంబర్ 22 మనంన్యూస్ :** గోరంట్ల మండల పరిధిలోని గోరంట్ల – కోడూరు ప్రధాన రహదారి బూడిదగడ్డపల్లి సమీపంలో ఉన్న షిరిడి సాయి బాబా దేవాలయం నందు కార్తీక మాసంను పురస్కరించుకొని సోమ వారం అనగా 25వ తేదీ సాయంత్రం 6 గంటలకు సాయిబాబా సేవా సమితి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా లక్ష దీపోత్సవ కార్యక్రమం నిర్వహించబడునని కమిటీ సభ్యులు తెలిపారు. కావున గోరంట్ల చిలమత్తూరు మండలాలలోని అన్ని గ్రామాల ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున దీపోత్సవ కార్యక్రమంలోపాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, అలాగే ఆ షిరిడి సాయి నాధుని ఆశీస్సులు ఉంది తీర్థప్రసాదాలు అందుకోవాలని ఆలయ వ్యవస్థాపకులు సాయి ప్రసాద్ , ఆలయ అభివృద్ధి సేవా సమితి సభ్యులు కోరారు.

## దర్గా హెన్నూర్ లో రాతి దూళం లాగుడు పోటీలు

**బొమ్మనహాల్ నవంబర్ 22 మనంన్యూస్ :** ఎంతో ప్రసిద్ధి గాంచిన మండల పరిధిలోని దర్గా హెన్నూరు గ్రామంలో హెన్నూర్ ఉరుస్ ఉత్సవాలలో భాగంగా( సోఫీ శర్మస వలి )ఆశీస్సులతో ప్రభుత్వ విప్,రాయదుర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ఆదేశాల మేరకు బీసీ సెల్ ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్ వై. కేశప్ప ఆధ్వర్యంలో శుక్రవారం రాత దూలం లాగుడు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటి బహు మతి వై. కేశప్ప 15 వేలు, రెండో బహుమతి వై. హనుమంతు 10 వేలు, మూడో బహుమతి ఆనంద్, నాగరాజ్, వన్నూరప్ప 8 వేలు, నాలుగవ బహుమతి రఫీ,వి.ఎల్.రామాంజి 5 వేలు రూపాయలను,రాతి దూలం లాగుడు పోటీలలో బరిలో దిగి గెలుపొందిన వారికి వారి వంతుగా బహుమతులను ఇచ్చేందుకు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా టిడిపి గుమ్మనూరు సీనప్ప జన్మదిన వేడుకలు



**గుంతకల్లు నవంబర్ 22 మనంన్యూస్** : గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు వాల్మీకి ముద్దుబిడ్డ అయినా గుమ్మనూరు జయరాం గుంతకల్లు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి సోదరుడు అయిన దేవరగట్టు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులుకి అష్ట ఐశ్వర్య ఆయు ఆరోగ్యాలను ప్రసాదించాలని అల్లాహ్ నీ మనసారా అందరూ కోరుకుంటూ శాలువాలుగజమాలతో ఘనంగా సత్కరించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణము తెలుగుదేశం ముస్లిం మైనారిటీ నాయకులు గుజిరి మొహమ్మద్ ఖాజా,కె.వలి భాష,టెంకాయలయూసుఫ్,షేక్‌ఫజులు, పప్పూరు భాష,సద్దాం హుస్సేన్,హాజీ మహబూబ్ సాబ్, రహంతుల్లా, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూల నాగరాజుకి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్



**గుంతకల్లు నవంబర్ 22 మనంన్యూస్** : ఇటీవల ప్రకటించిన నామినేటెడ్ పదవులలో ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ బోర్డు రాయలసీమ జోనల్ చైర్మన్‌గా ఎన్నికైనా పూల నాగరాజు ఈ రోజు నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా గుంతకల్లు మాజీ శాసనసభ్యులు, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. జితేంద్ర గౌడ్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ ప్రమాణ స్వీకారణ కార్యక్రమనికి టీడీపీ పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు,క్లస్టర్ ఇంచార్జి కేశప్ప, గుత్తి మండలం మాజీ ఎంపీపీ వీరభద్రయ్య, గుత్తి పట్టణ తెదేపా అధ్యక్షులు రవి శంకర్ గౌడ్ టీడీపీ శ్రేణులు, సహచర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి...



**గోరంట్ల, నవంబర్ 22 మనంన్యూస్** : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన గోరంట్ల మండలంలో శుక్రవారం రాత్రి చోటుచేస్తుంది. ఎస్ఐ శ్రీనివాసులు తెలిపిన విరాల మేరకు.. గోరంట్ల మండలంలోని పాలసముద్రం పంచాయతీ పప్పనపల్లి తండాకు చెందిన రాము నాయక్ (60) అను వ్యక్తి గోరంటలో పనులు ముగించుకొని తన ద్విచక్ర వాహనంలో స్వగ్రామానికి వెళుతుండగా మల్లాపల్లి వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి కింద పడటంతో తలకు తీవ్ర గాయాలు కావడంతో 108 వాహనంలో గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించారని వైద్యులు నిర్ధారించారు,కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

# ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం

– గుంతకల్లు మండల తాహసిల్దార్ రమాదేవి

**గుంతకల్లు నవంబర్ 22 మనంన్యూస్ :** ప్రత్యేక ఓటరు 09,10,23 24 నవంబర్ 2024, తేదీలను ప్రత్యేక ఓటరు నమోదు/సవరణల కార్యక్రమం 2025 సంవత్సరంలో భాగంగా శుక్రవారం మండల తాలసిల్దార్ రమాదేవి ప్రకటించారు.ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ... బూత్ లెవల్ అధికారులు పోలింగ్ కేంద్రల నందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటరు నమోదు చేసుకొనుటకు, తొలగిం చుటకు ఓటరు కార్డు నందు సవరణ కొరకు మరియు ఒకే నియోజక వర్గములో వేరే పోలింగ్ కేంద్రమునకు ఓటు మార్చుకొనుటకు దరఖాస్తులు స్వీకరిస్తారు. కావున 01-01-2025 నాటికీ 18 సంవత్సరములు పూర్తయిన యువతి, యువకులు మరియు ఇంకను ఓటరుగా నమోదు చేసుకొని వారు ఉంటె ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసినదిగా తెలిపారు.

# జాతీయ రహదారిపై కబళించిన మృత్యువు

- నాగారెడ్డిపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం
- మరణంలోనూ వీడని మూడుముళ్ల బంధం
- బొలెరో ఢీకొని వృద్ధ దంపతులు దుర్మరణం
- నేల రాలిన పండుటాకులు




**ముదిగుబ్బ నవంబర్ 21, మనంన్యూస్ :** విధి వక్రించింది.. ఇంటికి వెళుతున్న భార్యా భర్తలు మధ్యలోనే తనువు చాలించారు. జీవితాంతం తోడునీడగా బతికిన ఓ వృద్ధ దంపతులు ఊహించని రోడ్డు ప్రమాదంలో అసువులు బాసారు. మృత్యువు వారిని వెంటాడింది. మరణం కూడా వారిని విడదీయలేకపోయింది. జాతీయ రహదారిపై ఆ పండుటాకులను మృత్యువు కబళించింది. జీవించిన ప్రతి క్షణం ఒకరినొకరు విడిచి ఉండలేక పోయారు. ఇదే తరహాలో వీరి బంధం ముందు మృత్యువు కూడా ఓడిపోయింది. చెన్నై హైదరాబాద్ జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలోవృద్ధ దంపతులు అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. ముదిగుబ్బ మండలంలోనినాగారెడ్డిపల్లివెళ్లేక్రాస్‌సమీపంలోరోడ్డు దాటుతున్న నాగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన గంగన్న, నరసమ్మ దంపతులకు గుర్తు తెలియని వాహనం ఢీకొంది. దీంతో వారిద్దరూ అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. నరసమ్మ ముఖంపై, గంగన్న కాళ్లపై వాహనం టైర్లు వెళ్లగా తీవ్ర గాయలపాలై వారు గిల గిలా కొట్టుకుంటూ ప్రాణాలు కోల్పోయారు. విషయం తెలుసుకున్న పట్నం ఎస్సై రాజశేఖర్, పోలీసు సిబ్బంది సంఘటన స్థలికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. కేసు నమోదు చేసుకొని మృతదేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం కదిరి ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

## 18 సంవత్సరాలు వయస్సు నిండిన వారు నూతన ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

– డిఆర్ఓ విజయ సారథి

**పుట్టపర్తి, నవంబర్ 22 మనంన్యూస్** : 1.1.25 తేదీ నాటికి 18 సంవత్సరాలు వయస్సు నిండిన వారు నూతన ఓటర్లుగా నమోదు చేసుకోవాలి అని జిల్లా డిఆర్ఓ విజయ సారథి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వారి సూచనల మేరకు...స్పెషల్ సమ్మరీ రివిజన్ -2025 కు సంబంధించి 2024 నవంబర్ 23, 24 తేదీలలో ప్రత్యేక ప్రచార దినాలు నిర్వహించబడును. ఈ దినములలో ప్రతి పోలింగ్ కేంద్రములో ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు సంబంధిత బూతు స్థాయి అధికారి కొత్తగా ఓటరును నమోదు చేయు ఫారం-6, నియోజకవర్గంలో ఒక పోలింగ్ కేంద్రం నుండి మరొక కేంద్రానికి బదలీ కొరకు ఫారం-6, ఓటరు తొలగింపులు చేయుటకు ఫారం-7, ఓటరు జాబితా నందు సవరణలు చేయుటకు ఫారం-8, లతో అందుబాటులో ఉంటారు.కావున అర్హులైనవారు 2024 నవంబర్ 23, 24 తేదీలలో ప్రత్యేక ప్రచార దినాలలో కొత్త ఓటరు నమోదు చేసుకోవడానికి, ఓటరు జాబితాలో సవరణలు చేసుకోవడానికి, తొలగింపుల కొరకు నిర్వహించబడు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని 06.01.2025 వ తేదీన ప్రచురించు తుది ఓటరు జాబితా తప్పులు లేని జాబితాగా సిద్ధం చేయటానికి సహాయ సహకారాలు అందించవలసినదిగా కోరడమైనది.జిల్లా రెవెన్యూ అధికారి పై ప్రకటనలు తెలిపారు.

## ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం సద్వినియోగం చేసుకోండి మండల తాహసిల్దార్

**పామిడి నవంబర్ 22 మనంన్యూస్ :** స్థానిక మండల తహసీల్దార్ ప్రత్యేక ఓటరు 09,10,23 మరియు 24 నవంబర్ 2024, తేదీలను ప్రత్యేక ఓటరు నమోదు/సవరణల కార్యక్రమం 2025 సంవత్సరంలో భాగంగా శుక్రవారం మండల తాలసిల్దార్ ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ లెవల్ అధికారులు పోలింగ్ కేంద్రల నందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటరు నమోదు చేసుకొనుటకు, తొలగించుటకు ఓటరు కార్డు నందు సవరణ కొరకు మరియు ఒకే నియోజక వర్గములో వేరే పోలింగ్ కేంద్రమునకు ఓటు మార్చుకొనుటకు దరఖాస్తులు స్వీకరిస్తారు.కావున 01-01-2025 నాటికీ 18 సంవత్సరములు పూర్తయిన యువతి, యువకులు మరియు ఇంకను ఓటరుగా నమోదు చేసుకొని వారు ఉంటె ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసినదిగా తెలిపారు.

# వేదావతి నదిలో హెచ్చు తగ్గుల గుంతలు...పొంచి ఉన్న ప్రమాదం



పాదాచారులకు, ప్రయాణికులకు యమ పాసంగా మారిన ఆ రోడ్డు

**కణేకల్ నవంబర్ 22 మనంన్యూస్ :** నిత్యం రద్దీగా ఉండే ఆ రోడ్డు.. వేదవతి నదిలో గుంతలమయంతో దర్శనమిస్తూ భారీ వాహనదారులకు, పాదాచారులకు, స్కూటిస్టులకు యమ శాపంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రజలకు ప్రమాదం పొంచి ఉంది.ఇక పూర్తి వివరాల్లోకి వెళితే కనేకల్ మండల కేంద్రం నుండి మాల్యం గ్రామం మీదుగా రాయదుర్గం వయా ఉరవ కొండకు చేరుకోవాలంటే గతంలో హెచ్.ఎల్.సి కెనాల్ అక్విడెక్ట్ మీదుగా ప్రయాణికులు వారి గమ్యానికి చేరుకునేవారు.అయితే గత రెండు సంవత్సరాల కాలం నుండి ఆ అక్విడెక్ట్ శిథిలావస్థకు చేరుకోవడంతో హెచ్ ఎల్ సి అధికారులు భారీ వాహనాలు, ఆర్టీసీ బస్సులను అటువైపుగా వెళ్లకుండా ప్రయాణం నిలిపివేశారు. కనేకల్ పట్టణం నుండి మాల్యం గ్రామం మీదుగా పలు గ్రామాలకు ఉరవకొండకు చేరుకోవడానికి పట్టణ కేంద్రం నుండి కిందివీధి మీదుగా మరో మార్గం గుండా గత వైసిపి ప్రభుత్వంలో రోడ్డు వేయించి హగిరి వేదవతి నది నుండి ప్రయాణం కొన సాగించేవారు. గతంలో కురిసిన భారీ వర్షాల బీభత్సానికి వేదవతి నది ఉధృతంగా ప్రవహిం చడంతో ఆ రోడ్డు పూర్తిగా వరద నీటి ఉధృతతకు కొట్టుకుపోయింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూడా వేదవతి నది ఉధృతంగా వరద నీరు ప్రవహించడంతో వేసిన గ్రావెల్ రోడ్డు పూర్తి గా కొట్టుకు పోయింది. ఇక ఆనాటి నుండి ఈనాటి వరకు గ్రావెల్ ఎప్పట కప్పుడు ప్రయాణాన్ని నిలిపివేయకుండా మట్టి రోడ్డు వేయడంతో ఆ మార్గం గుండా భారీ వాహనాలు, ఆర్టీసీ బస్సులు ఇలా అనేక వాహ నాలు నిత్యం రద్దీగా ప్రయాణం కొనసాగించడంతో వేసిన మట్టి రోడ్డు గుంతల మయంగా మారింది. ఈ నేపథ్యంలో ఒక బస్సు కు మరో బస్సు ఎదురెదురుగా వస్తే ఆ హగిరిలో ఏమి చేయలేని పరిస్థితి ఆ సందర్భంలో అయా వాహనాల్లో ప్రయాణిస్తున్న వాహనదారులు వారి ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని భయందాలనలో ప్రయాణం కొనసాగిస్తున్నామని ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. ఇటు పోతే గొయ్యి అటు పోతే నుయ్యి అలాంటి ప్రమాదవసత్తు మార్గం అయినా కనేకల్ నుండి మాల్యం మార్గమధ్యంలో హగిరి నదిలో ప్రయాణికులు ప్రయాణం సాగిస్తున్నారు. ఇలాంటి పొంచి ఉన్న ప్రమాదం మార్గం వద్దా ప్రయాణికులు ఇష్టానుసారంగా ప్రాణాలు సైతం లెక్కచేయకుండా తన గమ్యాన్ని చేరుకోవాలన్న ఆతృతతో ప్రయాణం కొనసాగిస్తున్నారు.కావున సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి గుంతలు మయంగా మారిన మట్టి రోడ్డుకు మరింత తోడుగా మట్టిని వేయించి గుంతలను పూడ్చాలని ప్రజలు ప్రయాణికులు కోరుచున్నారు. కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రాణానష్టం, వాహానాలప్రయాణానికి అంతరాయం కలగకుండా చొరవ చూపితే పొంచి ఉన్న ప్రమా దం నుండి కాపాడుకోవచ్చని" మనం దినపత్రిక " ముందస్తుగా హెచ్చరిస్తోంది.ఈ విషయం పై మండల డెవలప్మెంట్ అధికారి పి.డి. శ్రీనివాసులు ను" మనం దినపత్రిక "!వివరణ కోరగా ప్రజా ప్రతినిధులు, స్థానిక పంచాయతీ కార్యదర్శుల దృష్టికి చేరవేసి గుంతలను పూడ్చేందుకు చర్యలు చేపడతామని మనం కు తెలిపారు.



# పర్యావరణ పరిరక్షణలో మహిళల పాత్ర మరువలేనిది

ఆసియా మేయర్ల సదస్సులో అనంత మేయర్ మహమ్మద్ వసీం సలీం




**అనంతపురం. నవంబర్ 22 మనం న్యూస్ ప్రతినిధి** : పర్యావరణాన్ని కాపాడటంలో మహిళల పాత్ర ఎంతో ఉందని అనంతపురం నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం పేర్కొన్నారు. ఇరాన్ లోని కొర్రమాబాదులో జరుగుతున్న ఆసియా మేయర్ల అంతర్జాతీయ సదస్సులో శుక్రవారం పర్యావరణం పరిరక్షణ బి మహిళలు సాధికారత అనే అంశంపై అనంతపురం మేయర్ వసీం ప్రసంగించారు. మొదటిరోజు పట్టణ ఆరోగ్యంపై అవకాశం లభించింది.రెండో రోజు పర్యావరణ పరిరక్షణపై ఆయనప్రసంగించారు.ప్రధానంగా ఆంధ్రప్రదేశ్లోని అనంతపురం గురించి ఇరాన్ దేశంలో చెప్పే అవకాశం తనకు దక్కడానికి మాజీ సీఎం వై ఎస్.జగన్మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డిల ప్రోత్సాహంతోనే తనకు అవకాశం దక్కిందన్నారు. గత ఐదు సంవత్సరాల్లో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళలకు రాజకీయంగా, చట్టసభల్లోనూ ఎన్నో అవకాశాలు కల్పించారని ఆయన గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ లో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, రాజకీయంగాను, సేవా కార్యక్రమాలు, ఉద్యోగాల్లో, ఈ విదంగా అన్ని రంగాల్లో మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారన్నారు. వివిధ దేశాల నుంచి వచ్చిన మేయర్లు, రాయబారులు, కమిషనర్లు, అంబాసిడర్ల మధ్య ఆంధ్రప్రదేశ్ నుంచి తనకు అవకాశం దక్కడం చాలా ఆనందంగా ఉందన్నారు. నాలుగు నెలల క్రితమే రష్యాలో జరిగిన బ్రిక్స్ మేయర్ల సదస్సులో కూడా తాను పాల్గొనడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా కొత్తగా ఏర్పాటు చేస్తున్న నేషన్స్ పార్కులో మన దేశం తరపున మొక్కను నాటే అవకాశం తనకు కలిగించడం ఆనందదాయకమన్నారు శ్రీలంక, రష్యా, మలేషియా, ఫిలిప్పీన్స్, టర్కీ, ఆఫ్ఘనిస్తాన్ దేశాల నుంచి వచ్చిన ప్రతినిధులతో తాను కలవడం వల్ల కొత్త విషయాలు అవగాహన చేసుకోవడానికి తనకు అవకాశం ఏర్పడిందన్నారు.ఆయా దేశాల్లో చేపట్టిన కార్యక్రమాలు అనంతపురంలో చేపట్టిన కార్యక్రమాల గురించి పరస్పరం చర్చించు కోవడం జరిగిందన్నారు.

# లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా ముందుకు అడుగులు



**కణేకల్ నవంబర్ 22 మనంన్యూస్ :** భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సభ్యత్వ నమోదు ఇంచార్జ్ గుమ్మడి సత్యనారాయణ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు మల్లయ్య చౌదరి మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమం అనేది మన బాధ్యత అని... లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. దేశ అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి బాధ్యత అందరి మీద ఉంది. పార్టీ ఆవిర్భావం నుంచి ఒక సిద్ధాంతంతో, కార్యకర్తల బలంతో ముందుకెళుతుందని అన్నారు. భారతీయ సంస్కృతిని విధి విధానాలతో బిజెపి పని చేస్తుందని గుర్తు చేశారు. కేంద్రంలో నరేంద్రమోదీకిమద్దతుగా స్వచ్ఛందంగా మండలంలో సుమారు 4 వేలు సాధారణ సభ్యత్వములు చేశామని తెలిపారు. ఈ పద్ధతిని ఆన్లైన్ ద్వారా తీసుకోవడంజరిగింది.అంతేకాకుండా మండలంలో సభ్యత్వము రుసుము రూ.100 చెల్లించి 25 మంది రసీదులు పొందినట్టు మండల అధ్యక్షుడు మల్లయ్య చౌదరి ఓ ప్రకటన ద్వారా తెలిపారు.